بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 46
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

18 నవంబర్, 2021 క్రీ, శ.     18 నభువ్వత్ 1400 హి, శ.

12 రబీఉస్సాని 1443 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا عَلَیۡکُمۡ اَنۡفُسَکُمۡ ۚ
لَا یَضُرُّکُمۡ مَّنۡ ضَلَّ اِذَا اہۡتَدَیۡتُمۡ ؕ
اِلَی اللّٰہِ مَرۡجِعُکُمۡ جَمِیۡعًا فَیُنَبِّئُکُمۡ
بِمَا کُنۡتُمۡ تَعۡمَلُوۡنَ (سورۃ المائدہ:106)

అనువాదం: ఓ విశ్వాసులారా! మీరు మీ ప్రాణాలకే బాధ్యులు. మీరు సత్పథములో నున్నచో దుర్మార్గుడైన వాడు మీకెలాంటి హానిని కల్గించలేడు. మీరందరు అల్లాహ్ వైపునకే తిరిగి పోవలసి యున్నది. కనుక మీరు చేయున దంతయు మీకు అతడు తెలియ జేయును. (మా ఇదాహ్: 106)

మున్అమ్ అలైహింల మార్గమును గూర్చి ప్రత్యేకముగా పేర్కొనడానికి గల కారణం స్థిరత్వపు మార్గములు అనేకములుగా గలవని తెలియజేయడం. కాని ఆ స్థిరత్వం సాఫల్యం మరియు సఫలీకృత మార్గాలకు మారుపేరు. ఇవి ప్రవక్తల మార్గములు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో చాలా ఆశ్చర్యము వేయును. ఆ నిరక్ష్యరాసుడు కేవలం గ్రంథ పరిజ్ఞానమును, వివేకంనే నేర్పించకుండా మనస్సును సంస్కరించు మార్గాల పట్ల అవగాహనను కల్గించారు. చివరికి అయ్యదహుం బి రూహిన్ మిన్హు (ముజాదిలా: 23) స్థాయి వరకు చేర్చినాడు. చూడండి, క్షుణ్ణముగా పరివీలించండి, పవిత్ర ఖుర్ఆన్ అన్ని రంగాలకు చెందిన విద్యార్థులకు వారి వారి లక్ష్యసాధన వరకు చేర్చుతుంది. ప్రతీ సత్యవంతుడి, సన్మార్గాన్వేషకుడికి దాహంను తీర్చుతుంది. కావున ఇంతటి వివేకవంతమైన, విజ్ఞానవంతమైన నది, సత్యవంతమైన, ప్రకాశవంతమైన చెలిమ ఎవరిపై అవతరించినది? అని ఒక్కసారి ఆలోచించండి. ఒకవైపు నిరక్ష్యరాసుడని మరొవైపు ప్రపంచములోని సాటిలేని వారిగా గుర్తింపు పొంది మహత్యములను వాస్తవాలను వెలువర్చిన ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే అవతరించింది. ఫలితముగా అల్లాహ్ తాలా మానవులతో ఏ స్థాయి వరకు అనుబంధాన్ని ఏర్పర్చుకోగలడో ప్రజలు తెలుసుకోవడం కోసమే అల్లాహ్ తాలా ఈ ప్రత్యేకానుగ్రహము కురిపించాడు. అల్లాహ్ తాలాతో చాలా సున్నితస్థాయి వరకు సంబంధాలను నెలకొల్పవచ్చుననే విషయాన్ని తెలియ జేయుటకే నేను ప్రస్తావిస్తున్నాను. ఆప్యాయులతో దైవానికి ఎంతటి దగ్గరి సంబంధము ఏర్పడుననగా మానవులను పూజించే వ్యక్తులు వారిని దేవుడిగా భావిస్తుంటారు. ఇది సత్యం.

అల్లాహ్ తాలా వారితో ఎలా వ్యవహరించుననగా వారు దుఆలు చేయకున్నను వారికి సహకరించును. నేను ప్రారంభించిన సంభాషణ సారాంశమే మనగా మానవుని ఉన్నత స్థాయి ఉదారత గుణం గల మనస్థత్వం. ఈ స్థితిలోనే ఇతర అన్ని స్థితుల కన్న ఎక్కువ మాధుర్యాన్ని పొందుతూ ఒక సాధారణ అనుబంధ దైవ స్థాయి నుండి ఒక ప్రత్యేక అనుబంధ దైవ స్థాయి వరకు చేరుతుంటారు. ఇవి క్రిందిస్థాయి, మధ్యస్థాయి అనుబంధాలు గాకుండా ఆకాశ, దైవత్వ అనుబంధాలుగా నెలకొంటాయి. అర్థమేమనగా సాఫల్యత, స్థిరత్వము అనబడే ఈ మనశ్శాంతి ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో పేర్కొనబడింది. అంతేగాకా ఈ మార్గమును పొందుటకు దుఆను నేర్పించడం జరిగింది. ఈ స్థిరత్వ మార్గము మున్అమ అలైహింలకు చెందిన మార్గము. ఈ మార్గము అల్లాహ్ తాలా అనుగ్రహాలను, కరుణను పొందు మార్గము. మున్అమ్ అలైహింల మార్గమును గూర్చి ప్రత్యేకముగా పేర్కొనడానికి గల కారణం స్థిరత్వపు మార్గములు అనేకములుగా గలవని తెలియజేయడం. కాని ఆ స్థిరత్వం సాఫల్యం మరియు సఫలీకృత మార్గాలకు మారుపేరు. ఇవి ప్రవక్తల మార్గములు. ఇందులో మరొక సూచన గలదు. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో మానవుని నాలుక, మనస్సు, కర్మలకు అనుగుణముగా దుఆ వెలువడుతుంది. మానవుడు పవిత్రుడు కావాలని దుఆ చేయునప్పుడు అతనికి మొహమాటం కలుగును. కాని ఈ దుఆ ఒక్కటే అన్ని రకాల కష్టాలను దూరం చేస్తుంది. అనగా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ (ఫాతిహా:5) నిన్నే ఆరాధిస్తాము, నీ సహాయాన్నే కోరుకుంటాము.

దుఆ చేయుటకు ముందు శక్తులను వెచ్చించుట తప్పనిసరి:

ఇయ్యాకనస్తాయీన్ కంటే ముందు ఇయ్యాక నఅబుదూకు ఎందుకు ప్రాధాన్యతన్విడం జరిగిందనగా మానవుడు దుఆ చేయునప్పుడు తన శక్తులన్నింటిని కూడగట్టుకొని దేవుని ఆస్థానంలోకి వచ్చును. శక్తులకు, సృష్టి ధర్మమపు సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోకపోవడం అగౌరవం, అవమానం. ఉదా॥ రైతు విత్తనాలు జల్లకముందే ఓ అల్లాహ్! ఈ పంటను సశ్యశామలంగా నిండుగా, పువ్వులతో, ఫలాలతో నిండుగా ఉండాలని కోరుకోవడం హాస్యస్పదమవును. దీనినే దేవుని పరీక్ష, పరిశీలన అని అంటారు. ఇలా చేయకూడదని తెలుపడం జరిగింది. కావున దేవున్ని పరీక్షించకూడదు. అందుకే మసీహ్ అలైహిస్సలాం భోజనంను యాచించు ఘట్టములో ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా తెలియపర్చడం జరిగింది. ఒక్కసారి చూడండి. (మల్ఫూజాత్ సంపుటి 1, ప్రచురణ 2018, ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1495) హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి మాంసంను తీసుక వచ్చారు. వాస్తవానికి ఆ మాంసం బరీర రజి గారికి సద్కాగా ఇచ్చినది. ఈ విషయంను తెలుపగా హుజూర్ (స)“ ఆ మాంసం బరీర కోరకు సద్కా కాని మాకు మాత్రం అది బహుమానం అని” సమాధానం ఇచ్చారు.

(1496). హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను యమన్‌కు గవర్నర్‌గా నియమినన్తా పంపుచున్నప్పుడు ఇలా హితోపదేశం చేశారు. మీరు దైవగ్రంథమును పొందిన జాతి వద్దకు వెళ్ళుచున్నారు. మీరు వారి వద్దకు చేరుకున్న తరువాత వారిని అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేడని, ముహమ్మద్ (స) అల్లాహ్ సందేశహారులని సాక్ష్యమిచ్చుటకు ఆహ్వానించుము. ఒకవేళ వారు మీరు ఆహ్వానాన్ని (ఇస్లాం)ను స్వీకరించినచో మరల వారికి రాత్రింభ వళ్ళలో 5 పూటల నమాజ్‌లు విధిగావించబడ్డాయని తెలుపుము. ఒకవేళ వారు ఇందుకు కూడ సుముఖతను తెల్పినచో మరల వారికి వారిపై జకాత్‌ను విధిగా వించబడిన విషయాన్ని తెల్పుము. సంపన్నుల నుండి సేకరించి పేదవారిలో పంచిపెట్టబడును. ఒకవేళ వారు ఈ విషయం పట్ల కూడ సుముఖతను చూపినచో నీవు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, వారి శ్రేష్టమైన సంపదను సేకరించకుము, వారి పీడితుల శాపనార్థాల నుండి నిన్ను నీవు కాపాడుకొనుము. ఎందుకనగా అల్లాహ్ మరియు పీడితుల మధ్య ఎలాంటి అడ్డు ఉండదు.

(బుఖారి)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**(గత సంచిక తరువాత)**

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా దుఆల ఆమోద సంఘటనలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 20 జూలై 1986 ఖుత్బా జుమాలో దుఆ అమోద ఫలితముగా ఒక మిత్రునికి మహిమాన్వితముగా కనుల ఆరోగ్యమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

"ఢాకాకు చెందిన ఒక అహ్మదీ తన అహ్మదియేతర మిత్రుని గురించి ఇట్లు వ్రాసిరి. నేను వరుసగా లిటరేచర్ ఇచ్చుచుంటిని. క్యాసెట్లు కూడ వినిపించుచుంటిని. తద్వారా వారి హృదయము మారిపోయినది. జమాఅత్ లిటరేచర్‌తో వారికి అనుబంధము ఏర్పడినది. వారు ఉత్సాహముతో లిటరేచర్ అడిగి చదవడం మొదలు పెట్టిరి. ఇంతలోనే వారి కనులకు ఒక రకమైన వ్యాధి సోకినది. మీ కంటి చూపు పోవునని వైద్యులు సూచించిరి. ప్రపంచ వ్యాప్త విద్యానుసారము మీ కంటి చూపును రక్షించుటకు మాకెలాంటి సాధనము లభించడం లేదనిరి. ఈ అహ్మదియేతరుని విషయము ప్రజలకు తెలియగా ఇంకా అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు తెప్పించి చదువమని అనసాగిరి. అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు చదివినందున నీ కనులలో నరకము ప్రవేశించి నీ చూపును నాశనము చేసినది. అందుకు శిక్షగా నీకిది లభిస్తున్నది. వారీ విషయమును ఎంతో వ్యాకులతతో తన అహ్మదీ మిత్రునితో చేసెను. వారిట్లు సమాధానమిచ్చిరి. నీవు పూర్తి సంతృప్తితో యుండుము. నీవు కూడ దుఆ చేయుము, నేను కూడ దుఆ చేయుదును. మా ఇమామ్‌నకు కూడ దుఆ కొరకు వ్రాయుదును. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా శు భము కలిగించునో చూడుము. ఈ సంఘటన తరువాత కొన్ని రోజులలో వారి కనుల స్థితి మారిపోవడం మొదలైనది. చూస్తుండగానే పూర్తి చూపు తిరిగి వచ్చినది. రెండవ సారి వారు పరీక్ష నిమిత్తం వైద్యుల వద్దకు వెళ్లగా ఆ భయంకర వ్యాధి లక్షణము అసలు కనిపించడం లేదని అనిరి."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 25 జూలై 1986 ఖుత్బా జుమాలో ఇట్లనిరి.

"ఈరాన్ నుండి డా॥ ఫాతిమతుజ్జుహ్రా ఇట్లు వ్రాసిరి. నా ఏకైక కుమారుని కాలు బలహీనత వలన వ్యాధికి గురయ్యెను. రోజు రోజు స్థితి పడిపోయినది. తుదకు అతడు కుంటుకుంటూ నడవడం మొదలు పెట్టెను. వ్యాధుల నిపుణులకు చూపించబడెను. కాని నిర్ధారణ కాలేదు. వారు అతని ఆరోగ్యము గురించి నిరాశను వ్యక్తపరచిరి. నాకు అనుకోకుండా దుఆ గురించి ఆలోచన వచ్చెను. ఈ ఆలోచనతో నేను దుఆ చేసినాను. దుఆ కొరకు మీకు కూడ ఉత్తరము వ్రాసినాను. అల్లాహ్ తఆలా గొప్పతనము! వైద్యులు చికిత్స లేదని చెప్పిన రోగి అదే రోజు నుండి ఆరోగ్యము పొందడం ప్రారంభమయ్యెను. వైద్యులకు ఇతని వ్యాధి గురించి ఏమియును తెలియకపోయినందున వారు చికిత్స చేయలేక పోయిరి. ఆ రోజు నుండి చూస్తుండగానే చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసములో దుఆ ఆమోదమునకు చెందిన అత్యంత విశ్వాస భరిత, స్ఫూర్తిదాయక, మహిమాన్విత సంకేతము గల సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి.

"ఘానాకు నేను చేరినప్పుడు క్రైస్తవ ధర్మమునకు చెందిన అక్కడి ఒక చీఫ్ నానా ఏజేఫో గారు మొదటి రాత్రి నన్ను కలవడానికి వచ్చిరి. నమాజ్ తరువాత సమావేశములో నేను ప్రత్యక్షముగా మీ చేతిపై బైఅత్ చేయాలని కోరిరి. నేను మురబ్బి గారితో కారణము అడగగా వారు వినిపించిన విషయము నేను మీకు తెలిపెదను. వీరొక ప్రత్యేకమైన అగ్ని పూజ చేసే కుటుంబమునకు చెందినవారు. వీరిలో చాలా ఆచారాములు, ఘోర అనుమానములు యున్నవి. వీరి భార్య గర్భము ప్రతి సారి వృధా అయ్యేది. ఎప్పుడు కూడ గుడువు పూర్తి అయ్యేది కాదు. ఈ బాధను వారు క్రైస్తవ పాద్రీలకు చెప్పిరి. మంత్ర తంత్రము చేయువారి వద్దకు పోయిరి. కాని ఫలితము దక్కలేదు. ఒక సారి ఇట్లనిరి. నేను క్రైస్తవుడను. కాని దుఆల పరంగా క్రైస్తవ మతం మీద నమ్మకం సడలిపోయినది. మీరు దుఆ చేయుదురు, దేవుడు ఆమోదిస్తాడని మీ గురించి నేను వన్నాను. మీ ఇమామ్ గారికి ఇదంతా వ్రాసి పంపి, మేము ఆపదలో చిక్కుకున్నాము, ఆమె కొరకు దుఆ చేయగలరని తెలుపగలరు. వారు వారి దుఆ ఉత్తరము నాకు తెలిపినారు. ఇలా ఎందుకు జరిగినదో నాకు తెలియదు. మీకు బాలుడు కలుగునని నేను వారికి సమాధానము వ్రాసినాను. చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు బాలుడు పుట్టును. అనంతరం భార్య గర్భము దాల్చినప్పుడు బాలుడే కాదు భార్య కూడ మరణించునని వైద్యులు చెప్పిరి. బాలుడు ఇప్పుడు యున్న స్థితి వలన మీ భార్య ప్రాణానికే ముప్పు యున్నది. కనుక ఈ గర్భము వృధా చేయమని అనిరి. ఇది అసంభవం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు. నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము జరగదు. వారు ప్రతి వారం వచ్చి దుఆ కొరకు గుర్తు చేయించేవారు. ఈ విధముగా అల్లాహ్ తఆలా వారికి అందమైన, ఆరోగ్యకరమైన బాలున్ని ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో యున్నారు. నాకు గుర్తున్నంత వరకు వారికెలాంటి బాధ కలుగలేదు. వారి టెలిగ్రామ్ ఇక్కడికి ఇట్లు వచ్చెను. --- అనగా దేవుడు నాకు గంతులు వేయుచున్న బాలున్ని పుట్టించెను. నా హస్తము పైన బైఅత్ చేయాలని వారు కోరుచుండిరి. అందుకే ఆలస్యము చేసిరి."

(జమీమా మాసపత్రిక ఖాలిద్ రబ్వా 1988)

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా దుఆ ఆమోద విశ్వాసపూరిత సంఘటనలు**

మనము పవిత్రమైన 5వ ఖిలాఫత్ కాలములో నుండి జరుగుచున్నందున ఇది అల్లాహ్ తఆలా శుభము, ఉపకారము మాత్రమే. వారి ఉద్రేకపూరితమైన నాయకత్వములో అహ్మదియ్య బృందము విద్యుత్తు వేగముతో మైదానము తరువాత మైదానమును దాటుచు, గొప్ప గొప్ప లక్ష్యములను దాటుచుపోవుచున్నట్లు మనము స్వయంముగా దర్శించుచున్నాము. వారితో దైవ వాగ్దానము --- యున్నది. అనగా ఓ మస్రూర్ నేను నీ వెంట యున్నాను. దేవుడు వారి వెంట యుండడమే అల్లాహ్ తఆలా అసాధారణ రీతిలో వారి బాధాతప్త, దుఃఖకర దుఆలను ఆమోదించుచున్నాడని తెలియుటకు సరిపడ నిదర్శనము. ఇందుకు అహ్మదియ్య జమాఅత్ మొత్తం సాక్ష్యముగా యున్నది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖిలాఫత్ ఆరంభము నుండే జమాఅత్ సభ్యులకు దుఆల వైపు సూచించుచున్నారని బాలునికి, వృద్ధునికి, యువకునికి తెలుసు.

ఇదియే కాక అహ్మదియ్య ఖిలాఫపత్ స్వర్ణోత్సవాల విజయము, సఫలము కొరకు దుఆల ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించిరి. ఇప్పుడు నేను వారి దుఆల ఆమోద కొన్ని సంఘటనలను శ్రోతలకు తెలిపెదను.

7 అక్టోబర్ 2005 రోజును అహ్మదీయులు ఎలా మరచిపోగలరు. పవిత్ర రమజాన్ మాసములో దుష్ట క్రూరులు పాకిస్తాన్ మండీ బహావుద్దీన్ ప్రాంతములో జమాఅత్ మస్జిద్‌లో ఫజర్ నమాజ్ చదువుచుండగా అమాయక అహ్మదీయులపై దౌర్జన్యము చేసిరి. దాని ఫలితముగా సుమారు 20 మంది అమరులై తమ నిజమైన యజమాని వద్దకు చేరుకొనిరి. ఈ విషయము హజ్రత్ అమీరుల్ ముమినీన్ గారికి అందగానే ఎంతో వ్యాకులత, దుఃఖముతో అదే రోజు ఖుత్బా జుమాలో ప్రస్తావించిరి. పీడిత అహ్మదీయుల కొరకు వారు దుఆ చేయుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ క్రూరులను స్వయముగా శిక్షించుగాక! వారి పదములు అక్షర రూపం దాల్చినవి. దేవుని ప్రకోపము ఇట్లు ఉప్పొంగెను.

'విని దేవుని ప్రకోపము ఉప్పొంగినది. అందరిని మ్రింగే విధముగా భూమి పలిగినది.'

మరుసటి రోజు ముజఫ్ఫరాబాద్ ప్రాంతములో ప్రళయ దినమును తలపించు భూకపంము సంభవించి మొత్తం నగరము నాశనమయ్యెను. గ్రామము మొత్తం తలక్రిందులయ్యెను. వేలాది మంది చనిపోయిరి. కోట్లాది కోట్ల నష్టము వాటిల్లెను. ఈ ప్రళయ దినమును తలపించు భూకంపములో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక అహ్మదీ ప్రాణ నష్టము సంభవించలేదు. ఫాతబిరూ యా ఉలిల్ అబ్సార్. (10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి అమరత్వంను గూర్చి ఘటనను గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. నేడు మరికొంత వివరణాత్మకముగా మీ ముందు ప్రస్తావించెదను. బుఖారిలో పొందుపర్చిన కథనము ద్వార తెలియునదేమనగా, హ్రజత్ ఉమర్ రజిపై దాడి ఫజర్ సమయంలో ఫజర్ నమాజ్ సల్పుచుండగా జరిగింది. హ్రజత్ ఉమర్ రజి ఆ దాడి తరువాత కూడ కొంత సమయంలో మస్జిద్‌లోనే ఉన్నారు.

హ్రజత్ ఉమర్ రజిపై దాడి జరిగిన తరువాత వారు రజి హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్బాస్‌తో నన్ను హత్య చేయుటకు ప్రయత్నించిన వ్యక్తి ఎవరో తెలుసుకోండి అని అన్నారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్బాస్ ఇలా అన్నారు. నేను బయటికి వచ్చాను. నేను తలుపులు తెరిచి చూడగా హ్రజత్ ఉమర్ రజి పరిస్థితిని గూర్చి తెలియని ప్రజలు అధికముగా గుమ్మం ముందు ఏకమై ఉన్నారు.

హ్రజత్ ఉమర్ రజిను హత్యచేసిన ఆ కత్తిని హ్రజత్ అబ్దుర్రహ్మాన్ చూశారు. వారు ఇలా తెలిపారు. నేను నిన్న ఈ కత్తిని హరమజాన్ మరియు జఫీనాల వద్ద చూశాను. మీరు ఈ కత్తితో ఏమి చేస్తారు? అని నేను వారిని ప్రశ్నించగా, వారుమేము దీనితో మాంసాన్ని కోసుకుంటాము ఎందుకనగా మేము మాంసాన్ని ముట్టుకోము అని సమాధానం ఇచ్చారు. అందుకు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ హ్రజత్ అబ్దుర్రహ్మాన్‌ను నీవు ఆ కత్తిని వారి వద్ద చూశావా? అని అడిగారు. అందుకు వారు అవును అని సమాధానం ఇచ్చారు.

“ ఖలీఫాలు భయపడునటు వంటి ఏ ఆపద కూడ ఇప్పటి వరకు ఏ ఖలీఫాకు రాలేదు. ఒకవేళ వచ్చినకూడ అల్లాహ్ తాలా దానిని శాంతియుతముగానే మార్చినాడు. హ్రజత్ ఉమర్ రజి అమరులైన విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఖుర్‌ఆన్ మజీద్ ఎంతో స్పష్టముగా ఇలా ఆదేశిస్తుంది. రక్షణ కొరకు ముసల్మానులలో సగం మంది నిలబడండి. ఇది యుద్ధ సమయానికి చెందిన ఆదేశమే అయినప్పటికి కాని ఒక సమాజాన్ని కాపాడటానికి ఈ ఆదేశాన్ని తప్పకుండా పాటించాలి. కాని ఈ ఆదేశం ద్వారా చిన్న చిన్న అల్లరుల కాలంలో కూడ కొంత మంది నమాజ్ సమయంలో కాపాలదారులుగా నిలబడినచో ఎలాంటి తప్పులేదు. ఒక విధముగా చెప్పదలచినచో తప్పకుండా నిలబడాలి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 అక్టోబర్ 2021, ( 15 ఇఖా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి అమరత్వంను గూర్చి ఘటనను గత జుమా ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. నేడు మరికొంత వివరణాత్మకముగా మీ ముందు ప్రస్తావించెదను. బుఖారిలో పొందుపర్చిన కథనము ద్వార తెలియునదేమనగా, హ్రజత్ ఉమర్ రజిపై దాడి ఫజర్ సమయంలో ఫజర్ నమాజ్ సల్పుచుండగా జరిగింది. హ్రజత్ ఉమర్ రజి ఆ దాడి తరువాత కూడ కొంత సమయంలో మస్జిద్‌లోనే ఉన్నారు. కాని మరొక కథనమును చూసినచో వెంటనే హ్రజత్ ఉమర్ రజిను ఇంటికి తీసుకవెళ్ళారని, నమాజ్‌ను తరువాత పూర్తి చేశారని గలదు. సహి బుఖారి విశ్లేషణలో అల్లామా ఇబ్నే హజర్ ఈ కథనము క్రింద మరొక కథనమును పొందుపరుస్తూ ఇలా పేర్కొన్నారు. హ్రజత్ ఇబ్నే అబ్బాస్ ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ ఉమర్ రజికు రక్తం అధికముగా కారుచుండగా వారు స్పృహ కోల్పోయారు. నేను వారిని ప్రజల సహాయంతో ఎత్తుకొని వారి ఇంటికి తీసుకవచ్చాను. వారు ఇంకా స్పృహలోకి రాలేదు. పూర్తిగా తెల్లవారిన తరువాత స్పృహలోకి వచ్చారు. వారు స్పృహలోకి రావడంతోనే వారు మా వైపు చూస్తూ ప్రజలు నమాజ్‌ను చదివినారా? అని అడిగారు. అందుకు నేను అవును చదివారు అని సమాధానం ఇచ్చాను. అందుకు వారు ఎవరైతే నమాజ్‌ను విడిచి పెడుతారో వారికి ఇస్లాంతో ఎలాంటి సంబంధం ఉండదు అని తెలిపి వారు వజూ చేసుకొని నమాజ్‌ను చదివారు. అదే విధముగా తబ్ఖాతే కుబ్రాలో కూడ ఈ విధమైన కథనమే గలదు. హ్రజత్ ఉమర్ రజిను ఎత్తుకొని వారి ఇంటికి చేర్చినారు. ఆ సమయంలో హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ నమాజ్‌ను చదివించారు. ఆ సమయంలో అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లోని చిన్న చిన్న అధ్యాయములైన అల్ అసర్ మరియు ఇన్నా ఆతయినాకలను చదివించినట్లు కూడ గలదు. మరొక కథనములో అల్ అసర్ మరియు ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్‌ను చదివించినట్లు గలదు.

హ్రజత్ ఉమర్ రజిను హత్యచేసిన ప్రస్తావనను గూర్చి తబ్ఖాతే కుబ్రాలో ఈ విధముగా గలదు. హ్రజత్ ఉమర్ రజిపై దాడి జరిగిన తరువాత వారు రజి హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్బాస్‌తో నన్ను హత్య చేయుటకు ప్రయత్నించిన వ్యక్తి ఎవరో తెలుసుకోండి అని అన్నారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్బాస్ ఇలా అన్నారు. నేను బయటికి వచ్చాను. నేను తలుపులు తెరిచి చూడగా హ్రజత్ ఉమర్ రజి పరిస్థితిని గూర్చి తెలియని ప్రజలు అధికముగా గుమ్మం ముందు ఏకమై ఉన్నారు. హ్రజత్ అమీరుల్ మోమినీన్‌ను ఎవరు చురకత్తితో హత్య చేయుటకు ప్రయత్నించారు? అని నేను వారిని అడుగగా, వారు అల్లాహ్ శత్రువు అబూ లూ లూ వారిపై చురకత్తితో దాడి చేశాడని, అతడు ముఘీరహ్ బిన్ షుఅబ బానిస అని కూడ సమాధానం ఇచ్చారు. అతడు ఇతరులను కూడ గాయపరిచాడు. కాని పట్టుబడగా తనకు తానే ఆ చురకత్తితోనే ఆత్మహత్య చేసుకున్నాడు. హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అనుహు హత్య వెనుక ఏదేని కుట్ర ఉన్నదా? లేక వ్యక్తిగత ద్వేషం వలన జరిగిందా? అనే విషయాన్ని గూర్చి రచయితలు ఈ విధముగా వ్రాసారు. హ్రజత్ ఉమర్ రజిను వ్యక్తి గత ద్వేషాల కారణంగా హత్య చేయలేదు. దీని వెనుక ఒక పెద్ద కుట్రయే గలదు. మొత్తానికి వారి అభిప్రాయాలను కూడ మనం పరిగణలోకి తీసుకుందాం. హ్రజత్ ఉమర్ రజి వంటి ధైర్యవంతులైన ఖలీఫాను హత్య చేసిన ఉదాంతాన్ని చరిత్ర కారులు, రచయితలు ఘటనను వివరణాత్మకముగా ప్రస్తావించిన తరువాత మౌనాన్ని దాల్చినారు. ఫలితముగా అబూ లూలూ ఫిరోజ్ ఆ సమయంలో ఉద్రేకంలో, కోపంతో వారిని హత్య చేసినట్లు బహిర్గమవుతుంది. కాని నేటి రచయితలు చరిత్రకారులు ఆ అంశంపై వివరణాత్మకముగా చర్చిస్తూ ఈ విధముగా తెలిపారు. ఇది కేవలం ఒక వ్యక్తికి ఉన్న కోపం వలన ప్రతీకారం తీర్చుకున్న చర్యకాదు. ఇది ఖచ్చితముగా ఒక కుట్రయే. ప్రత్యేకించి ఇది ముందుగా వ్యూహరచన చేసుకొని ప్రణాళిక ప్రకారం హ్రజత్ ఉమర్ రజిను హత్య చేశారు. ఈ కుట్రలో ప్రముఖ ఈరానీ సేనాధిపతి అమినా హరమజాన్ పాత్ర కూడ ఉన్నది. అతడు బహిర్గతముగా ఇస్లాంను స్వీకరించి మదీనాలో ఉంటూ ఈ కుట్రలో పాల్గొన్నాడు. నేటి రచయితలు నాటి రచయితలు మరియు

చరిత్రకారుల పట్ల ఫిర్యాద్ చేశారు. వారు ఇంత ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ కుట్ర పూరితఅంశాన్ని వివరణాత్మకముగా చర్చించకుండానే ముగించారు. ఈ క్రమంలో రచన మరియు చరిత్రకు సంబంధించిన ఒక గ్రంథము అల్ బిదాయత్ వన్నిహాయత్‌లో హజ్రత్ ఉమర్ రజి హత్యలో హరమజాన్ మరియు జఫీనాల హస్తం ఉన్నట్లుగా కొంత అనుమానాన్ని వ్యక్త పరిచారు. ఈ అనుమానంనే నేటి రచయితలు చరిత్రకారులు వివరణాత్మకముగా చర్చిస్తూ దానిని ఒక కుట్రగానే నిర్ధారించారు. అట్టి రచయితలలో ముహమ్మద్ రజా కూడ ఒకరు. వారు తమ గ్రంథము సీరత్ ఫారూఖ్‌లో ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి ఏ యువ ఖైదీని మదీనాకు తీసుకరావడానికి అనుమతించేవారు కాదు. కాని కూఫాకు చెందిన గవర్నర్ ముఘీరహ్ బిన్ షుఅబ హజ్రత్ ఉమర్ రజికు ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో తన వద్ద ఒక బానిస ఉన్నట్లుగా, అతడు అన్ని విద్యలలో ఆరితేరినవాడని, కావున అతనిని మదీనాకు తీసుకరావడానికి అనుమతిని ఇవ్వాలని కోరారు. హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఅబ అతడికి చాలా విద్యలు వచ్చును కావున అతని వలన ప్రజలకు ప్రయోజనం చేకూరును, అతడు కమ్మరి, వడ్రంగి, చిత్రలేఖనలో చాలా అనుభవం గలవాడని కూడ తెలిపారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అతనిని మదీనాకు పంపించగలవని హజ్రత్ ముఘీరహ్‌కు సమాధాన లేఖ వ్రాసారు. హజ్రత్ ముఘీరహ్ అతనిపై ప్రతి నెల 100 దిర్హముల పన్నును విధించారు. అతడు హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి చేరుకొని పన్ను చాలా అధికముగా విధించారని ఫిర్యాదు చేశాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నీకు ఏ ఏ పనులలో ప్రావీణ్యత ఉన్నదని ప్రశ్నించారు. అందుకు అతడు తనకు ప్రావీణ్యత ఉన్నటు వంటి పనులన్నింటిని గూర్చి తెల్పినాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి నీకు ఉన్నటు వంటి ఈ ప్రావీణ్యతల దృష్ట్యా నీపై విధించబడిన పన్ను అధికమేమి కాదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అతడు అయిష్టతతో, అసంతృప్తితో అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయాడు. హజ్రత్ ఉమర్ రజి కొన్ని రోజుల వరకు అతనితో ఎలాంటి సంభాషణలు చేయలేదు. ఆ తరువాత ఒక రోజు ఆ బానిస వారి ముందు నుండి వెళ్ళుచుండగా అతనిని పిలిపించి నీవు గాలితో నడిచే ఇసురు మరను చాలా బాగుగా తయారు చేస్తావని నాకు తెలిసింది అని అడుగగా, ఆ బానిస కోపంతో, అయిష్టతతో ప్రజలందరు గొప్పగా చెప్పుకునే విధముగా నేను మీ కోసం చాలా మంచి విసురు మరను తయారు చేస్తాను అని అతడు హజ్రత్ ఉమర్ రజితో అన్నాడు. ఆ బానిస అక్కడి నుండి వెళ్ళిపోయినా తరువాత హజ్రత్ ఉమర్ రజి తమ వెంట ఉన్న అనుచరులతో చూడండి ఆ బానిస ఇప్పుడు నన్ను హెచ్చరించి వెళ్ళిపోతున్నాడు అని అన్నారు. కొన్ని రోజుల తరువాత అబూ లూలూ తన దుప్పటిలో ఇరువైపుల పదును ఉన్నటు వంటి ఒక చురకత్తిని దాసుకున్నాడు. ఆ చురకత్తి పట్టు ఆ కత్తి మధ్యలో ఉన్నది. అతడు హజ్రత్ ఉమర్‌పై దాడి చేశాడు. వారి అమరత్వంను గూర్చి తెల్పిన కథనాల మేరకు అతడు ఒకసారి హజ్రత్ ఉమర్ రజి బొడ్డు క్రింద పొడిచాడు. అబూ లూలూకు హజ్రత్ ఉమర్ రజి పట్ల ఒక విధముగా కోపం ఈర్ష్య, ద్వేషం కూడ ఉన్నాయి. అందుకు కారణం అరబ్‌లు వారి ప్రాంతాన్ని జయించారు. వారి ప్రజలను ఖైదీలుగా బంధించారు. వారి చక్రవర్తిని అవమానించి, అతని దేశం నుండి అతనిని బహిష్కరించారు. అబూ లూలూ ఎప్పుడు ఖైది చేయబడిన చిన్న పిల్లలను చూసినచో వారి వద్దకు వెళ్ళి వారి తలపై చేతిని నిమిరేవాడు. ఆపై ఏడుస్తూ అరబ్‌లు నా కాలేయాన్ని తిన్నారు అని అనేవాడు. అబూ లూలూ హజ్రత్ ఉమర్ రజిను హత్య చేయాలని గట్టి ప్రణాళికను రచించుకున్నప్పుడు అతడు చాలా జాగ్రతగా రెండు వైపుల పదును ఉండేలా ఒక చురకత్తిని తయారు చేసుకున్నాడు. ఆపై దానికి చాలా పదును పెట్టాడు. ఆ చురకత్తికి విషాన్ని పూశాడు. ఆపై అతడు హరమజాన్ వద్దకు వచ్చాడు. ఆపై ఈ చురకత్తి పట్ల మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగాడు. అందుకు అతడు ఈ చురకత్తితో నీవు ఎవరిపై దాడి చేసిన కూడ అతడు వెంటనే హతమైపోతాడు అని సమాధానం ఇచ్చాడు. హరమజాన్ ఫారసీలకు చెందిన సేనాధిపతులలో ఒకడు. ముసల్మానులు అతడిని సస్తర్ అనే ప్రాంతంలో పట్టుకొని బంధించారు. ఆపై వారు అతనిని మదీనాకు పంపించారు. గతంలో ప్రస్తావించినట్లుగా అతడు హజ్రత్ ఉమర్ రజిను చూసి మీ రక్షకభటులు, దర్బారులు ఎక్కడ ఉన్నారు? అని అడిగారు. అందుకు అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లు వారికి సేవకులు, దర్బారులు, సెక్రటరీలు ఎవరు ఉండరు అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు మరల అలా అయినచో వీరు ప్రవక్త అయి ఉండాలి అని అన్నాడు. మొత్తానికి అతడు ముసల్మానుడైనాడు. హజ్రత్ ఉమర్ రజి అతనికి రెండువేల దిర్హములను పించన్‌గా జారి చేశాడు. ఆపై అతనికి మదీనాలో ఉండడానికి అనుమతి నిచ్చారు.

తబ్ఖాత్ ఇబ్నే సఅద్ లో నాఫిఅ ఉల్లేఖించిన ఒక కథనము ఈ విధముగా ఉన్నది. హజ్రత్ ఉమర్ రజిను హత్యచేసిన ఆ కత్తిని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ చూశారు. వారు ఇలా తెలిపారు. నేను నిన్న ఈ కత్తిని హరమజాన్ మరియు జఫీనాల వద్ద చూశాను. మీరు ఈ కత్తితో ఏమి చేస్తారు? అని నేను వారిని ప్రశ్నించగా, వారుమేము దీనితో మాంసాన్ని కోసుకుంటాము ఎందుకనగా మేము మాంసాన్ని ముట్టుకోము అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌ను నీవు ఆ కత్తిని వారి వద్ద చూశావా? అని అడిగారు. అందుకు వారు అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ తన ఖడ్గమును చేత పట్టుకొని ఆ ఇరువురి వద్దకు వెళ్ళి వారిని హతమార్చినారు. హజ్రత్ ఉస్మాన్ రజి హజ్రత్ అబ్దుల్లాహ్‌ను పిలిపించి, నీవు ఆ ఇరువురుని హత్య చేయుటకు గల కారణమేమిటి? వారు మన అభయంలోనే ఉన్నారు కదా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న వినగానే హజ్రత్ అబ్దుల్లాహ్ హజ్రత్ ఉస్మాన్ రజిను పట్టుకొని నేలపై పడేశాడు, వెంటనే అనుచరులు ముందుకు వచ్చి హజ్రత్ ఉస్మాన్ రజిను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ నుండి విడిపించారు. హజ్రత్ ఉస్మాన్ రజి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌ను పిలిపించినప్పుడు వారు తన ఖడ్గమును ధరించి వచ్చారు. కాని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ వారిని కఠినముగా అడ్డుకోవడం వలన వారు తన ఖడ్గాన్ని ఇంటి వద్దనే వదిలి వచ్చారు. నేను ముందుగా తెల్పినటు వంటి హజ్రత్ ఉస్మాన్ రజి కథనము ఎంత వరకు సత్యమైనదో అల్లాహ్‌కు తెలియును. మొత్తానికి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇరువురిని హత్య చేసిన విషయం మాత్రం ఇతర కథనాలలో కూడ గలదు. సయీద్ బిన్ ముసయ్యబ్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి అమరుడైన తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబిబకర్ ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్‌ను హత్య చేసిన అబూ లూలూ వద్ద నుండి నేను వెళ్ళుచున్నప్పుడు అతనితో జఫీనా మరియు హరమజాన్ కూడ ఉన్నారు. ఆ ముగ్గురు గుసగుసలాడుకుంటున్నారు. నేను ఒక్కసారిగా వారి వద్దకు చేరుకోగా వారు పారిపోయారు. అలా పారిపోతున్న తరుణంలో ఒక చురకత్తి అక్కడి పడిపోయింది. ఆ చురకత్తి ఇరువైపుల పదును పెట్టి ఉన్నది, రెండింటి మధ్యలో పిడి ఉన్నది. కావున హజ్రత్ ఉమర్ రజిను ఏ కత్తితో హత్యచేశారో ముందు చూడండి అని అడిగారు. అప్పుడు వారు ఆ కత్తిని చూడగా అది హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబిబకర్ తెల్పినట్లుగానే ఉన్నది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఎప్పుడైతే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబిబకర్ నోటి వెంట ఈ విషయాన్ని విన్నాడో వెంటనే తన ఖడ్గాన్ని తీసుకొని హరమజాన్ ఇంటికి వెళ్ళి అతనిని బయటికి పిలిచాడు. అతడు బయటికి రాగానే నాతో రమ్ము అని అన్నాడు. అలా అతడు రావడం మొదలు పెట్టి ముందుకు రాగా అతడిపై అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఖడ్గంతో దాడి చేశారు. అతడు ఆ ఖడ్గపు దాడిని గమనించి వెంటనే లాఇలాహ ఇల్లల్లాహ్ అని పఠించాడు. హజ్రత్ అబ్దుల్లాహ్ మరలా ఇలా తెలిపారు. నేను జఫీనాను పిలిచాను. అతడు హిరా ప్రాంతానికి చెందిన క్రైస్తవుడు. పైగా అతడు సఅద్ బిన్ అబీ వఖాస్ సహాయకుడు. వారు ఒప్పందం చేసుకోవడం కోసం మదీనాకు పంపించబడ్డారు. జఫీనా మరియు సఅద్‌ల

మధ్య ఈ ఒప్పందం జరిగింది. అతడు మదీనా ప్రజలకు లేఖనం నేర్పించేవాడు. నేను అతనిని బయటికి పిలిచి అతనిపై ఖడ్గంతో దాడి చేయగా అతడు తన రక్తంతో నా కన్నుల ముందే సిలువ గుర్తును వేశాడు. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ముందుకు వెళ్ళి అబూ లూలూ కుమార్తేను కూడ హత్య చేశారు. ఆమే తనను తాను ముస్లిం మహిళగా చెప్పుకోసాగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ ఆ రోజు మదీనాలోని ఏ ఖైదీని కూడ ప్రాణాలతో వదలిపెట్టకూడదని నిశ్చయించుకున్నాడు. కాని ముహాజిర్లు అతనిని అడ్డుకోసాగారు. వారిని అడ్డుకున్నారు, వారిని హెచ్చరించారు. అయినా కూడ దేవుని ప్రమాణం నేను ఈ రోజు ఖైదీలందరిని హత్య చేస్తాను అని ప్రతిజ్ఞ చేశాడు. ఈ విషయంలో వారు ముహాజిర్ల హెచ్చరికలను ఏ మాత్రం పట్టించుకోలేదు. చివరికి హజ్రత్ అమర్ బిన్ ఆస్ జోక్యం చేసుకోని వారికి నచ్చజెప్పగా వారు హజ్రత్ ఉమర్ బిన్ ఆస్‌కు తమ ఖడ్గాన్ని అప్పగించారు. అంతలోనే హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ వారి వద్దకు చేరుకున్నారు. వారు ఇరువురు నుదిటి ముందున్న వెంట్రుకలు పట్టుకొని వాదించుకోసాగారు. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ హరమజాన్‌ను, జఫీనాను, అబూలూలూ కుమార్తెను హత్యచేశారు.

ఇప్పుడు జరిగినదంతయు ఇక్కడ చర్చించబడింది. అనగా హజ్రత్ ఉమర్‌రజిను హత్య చేయాలని ఎవరైతే అబూ లూలూను ప్రోత్సహించిన వారిని గూర్చి మరియు అది ఖచ్చితముగా ఒక కుట్రయే అని తెల్పునట్టి కథనాలు ఆధారాలతో పాటు మన ముందుకు వచ్చాయి. ఇది ఖచ్చితముగా కుట్రయే అని వాధించువారు మరల ఇలా వ్రాసారు: హరమజాన్‌యే ఈ కుట్ర వ్యూహాన్ని రచించాడు. అతడు అబూ లూలూ మనస్సులో హజ్రత్ ఉమర్ రజికు వ్యతిరేకముగా పగను, ప్రతీకారన్ని పెంచిపోషించాడు. వారు ఇరువురు అరబ్బేతరులు. హరమజాన్ ఖైది చేయబడినప్పుడు , అతనిని మదీనాకు పంపుచున్నప్పుడు ఎక్కడ ఖలీఫా తనను హత్యచేస్తారో అనే భయంతో అతడు ఇస్లాంను స్వీకరించాడు. తబ్ఖాత్ ఇబ్నే సఅద్ లో నాఫిఅ ఉల్లేఖనం పొందుపర్చబడింది. హజ్రత్ ఉమర్ రజిను హత్య చేసిన చురకత్తిని హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ చూశారు. సఅద్ బిన్ ముసయ్యబ్ ఉల్లేఖనం తబ్రీలో పొందుపర్చబడింది. అబ్దుర్రహ్మాన్ బిన్ అబిబకర్ ఒక్కసారిగా వారి వద్దకు వెళ్ళగా అబూ లూలూ మరియు హరమజాన్ మరియు జఫీనాల మధ్యపడిపోయినా చురకత్తిని వారు చూశారు. వారు పారిపోవడం వలన అది క్రిందపడి పోయింది. హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ ఈ విషయాన్ని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ నోటి వెంట వినగానే వెంటనే వారి వద్దకు వెళ్ళి ఆ ఇరువురిని హత్య చేశారు. ఆపై వారు అంతటితో ఆగకుండా వారు తమ ప్రతీకారాన్ని తీర్చుకోవడం కోసం అబూ లూలూ కుమార్తేను కూడ హత్య చేశారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీబకర్ తెల్పినట్లుగానే ఉన్నటు వంటి చురకత్తితో హజ్రత్ ఉమర్ రజిను హత్య చేశారు. ఒకవేళ హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ హరమజాన్, జఫీనాను హత్యచేయకుండా ఉన్నచో వారి ఇరువురిని విచారించుటకు పిలిపించేవారు. ఫలితముగా ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు అనే విషయం తెలిసి వచ్చేది. ఒకవేళ ఈ విషయాలన్నింటిని ముందుకు తీసుకవచ్చినచో ఇది ఖచ్చితముగా ప్రథకం ప్రకారం చేసిన హత్యయే అని, దీనిని పూర్తి చేయడం కోసం అనగా హజ్రత్ ఉమర్ రజిను హత్య చేయడం కోసం అబూ లూలూ ముందుకు వచ్చాడని అర్థమవుతుంది. ఇది కుట్రయే అని వాదించు వారి అభిప్రాయం. అదే విధముగా మరొక చరిత్ర కారుడు డాక్టర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ గారు తమ పుస్తకంలో ఈ విధముగా వ్రాసారు. ముసల్మానులు ఈరానీయులను, క్రైస్తవులను జయించి, వారి భూభాగాన్ని, వారి రాజ్యాలను తమ ఆధీనంలోకి తీసుకొని పారిపాలన కొనసాగిస్తున్న తరుణంలో ఈరాన్ చక్రవర్తి పారిపోయేలా చేసి అతి భయంకరమైన ఓటమికి గురి చేయడం వలన ఆ సమయం నుండే ఈరానీయులు, క్రైస్తవులు తమ మనస్సులో అరబ్‌లకు వ్యతిరేకముగా సాధారణముగా, హజ్రత్ ఉమర్ రజి పట్ల ప్రత్యేకమైన పగను, ప్రతీకారాన్ని పెంచుకున్నారు. ఆ కాలంలో కొంత మంది ఈ పగను, ప్రతీకారానికి చెందిన కొన్ని మాటలను కూడ మాట్లాడినారు. అంతేగాకా తనపై ఒక ఈరానీ వ్యక్తి దాడి చేశాడని తెలుసుకున్న తరువాత హజ్రత్ ఉమర్ రజి పలికిన మాటల ద్వారా కూడ మనకు ఈ విషయం అర్థమైపోతుంది. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మదీనాకు అన్యమతస్థులను తీసుకరాకూడదని నేను మీకు ముందే చెప్పానుకదా! అయినా కూడ మీరు నా మాటను వినలేదు. మదీనాలో అలాంటి అన్యమతస్థుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికి ఒక సమూహంగా వారు ఉండసాగారు. వారి మనస్సులో కోప తాపాలు, పగలు, ప్రతీకారాలు మంటల వలే ఏగిసిపడసాగాయి. వారే ఈ కుట్రకు వ్యూహాన్ని కూడ రచించవచ్చును. అబూ లూలూ చేసిన హత్య ఆ కుట్రలోని ఒక భాగమే. అట్టి ఇస్లాం శత్రువులే తమ ఈర్ష్య, దేష్యాలతో కూడిన దాహార్తిని చాల్లార్చుకోవడం కోసమే ఇలా చేశారు. ఇలా వ్యవహరించే అరబ్‌ల ఐక్యతను దెబ్బతీయవచ్చునని, ముసల్మానుల బలాన్ని బలహీనపర్చవచ్చునని వారు భావించారు. హజ్రత్ ఉమర్ రజి కుమారులు వాస్తవాన్ని తెలుసుకొని అందరి కంటే ఎక్కువ కలత చెందారు. ఒకవేళ అబూ లూలూ ఆత్మహత్య చేసుకోకుండ ఉన్నచో వారు ఆ కుట్ర వెనుక ఉన్నటు వంటి రహస్యాన్ని చేధించేవారు. కాని అతడు ఆత్మ హత్య చేసుకొని ఆ రహస్యాన్ని తనతోనే సమాధి చేసుకున్నాడు. అంత మాత్రమున ఆ విషయాన్ని అంతటితోనే వదిలి వేయాలా?, ఆ రహస్యాన్ని తెలుసుకునే మార్గమే మన ముందు లేదా?. ఇది కుట్రా? కాదా? అని రహస్యాన్ని సత్యాన్ని బహిర్గతం చేయుచూ మరల వారు ఇలా వ్రాసారు. మొత్తానికి అరబ్‌ల ఒక నాయకుడు వీరి రహస్యాన్ని తెలుసుకోవాలని దైవం ఆశించాడు. ఆపై ఆ కుట్రను గూర్చి ఇతరులకు తెలియ జేయాలని కూడ భావించాడు. హజ్రత్ ఉమర్ రజిను హత్యచేయడానికి సిద్ధం చేసుకున్న చురకత్తిని హజ్రజ్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ చూశారు. అందుకే వారు హత్య తరువాత నేను ఆ కత్తిని హరమజాన్ , జఫీనాల వద్ద చూశాను, దీనితో మీకు ఏం పని అని నేను అడుగగా వారు మేము దీనితో మాంసాన్ని కోస్తాము, ఎందుకనగా మేము మాంసాన్ని చేతితో పట్టుకోము అని సమాధానం ఇచ్చారు అని సాక్ష్యమిచ్చారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ బకర్ ఇలా తెలిపారు. నేను హజ్రత్ ఉమర్ రజిను హత్య చేసిన అబూలూలూ సమీపం నుండి వెళ్ళుచుండగా అక్కడ అతనికి తోడుగా హరమజాన్‌ను, జఫీనాను కూడ చూశాను. వారు ముగ్గురు గుసగుసలాడు కుంటున్నారు. నేను అలికిడి గాకుండా వారి వద్దకు చేరుకున్నాను. వారు నన్ను చూసి పారిపోయారు. వారు పారిపోతున్న క్రమంలోనే ఆ చురకత్తి క్రింద పడిపోయింది. దానికి ఇరువైపుల పదును పెట్టి ఉన్నది. మధ్యలో పిడి ఉన్నది. కావున హజ్రత్ ఉమర్‌ను హత్య చేయుటకు ఉపయోగించిన కత్తి ఎలా ఉన్నదో చూడండి అని అడుగగా, దానిని పరిశీలించి చూసినచో ఆ చురకత్తి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీబకర్ తెల్పినట్లుగానే ఉన్నది. కావున ఈ విషయంలో ఎలాంటి అనుమానానికి చోటు లేదు. రచయిత మరల ఇలా వ్రాసారు. ఇరువురికి ఇరువురు నిజాయితితో కూడిన సాక్ష్యాన్ని ఇచ్చారు. పైగా వీరు ముసల్మానులలోనే చాలా ఎక్కువ నమ్మకం కల్గినవారు. ఏ చురకత్తితో హజ్రత్ ఉమర్‌ను హత్యచేయడం జరిగిందో ఆ చురకత్తిని మేము నిన్న రాత్రి హరమజాన్ మరియు జఫీనా వద్ద చూశాము అని సాక్ష్యాన్ని ఇచ్చారు. ఆ ఇరువురు సాక్షులలో ఒకరు హంతకుడైన అబూ లూలూ హత్య చేయడానికి ముందు రోజు ఇరువురు మిత్రులతో గుసగుసలాడడంను విన్నారు. ఇరువురి సాక్ష్యం మేరకు ఆ కుట్ర ఆ రాత్రియే జరిగింది. ఉదయం ఫజర్ నమాజ్ సమయంలో హజ్రత్ ఉమర్ రజి దాడి జరిగింది. హజ్రత్ అమీరుల్ మోమినీన్ హత్య వెనుక ఒక పెద్ద కుట్రయే ఉన్నది నిర్ధారించడానికి ఇంకా ఏమైన అనుమానం ఉన్నదా?, ఇంకా ఏమైన బలమైన సాక్ష్యం కావాలా?. ఆ కుట్రను పూర్తిచేయుటలో ఈ ముగ్గురు వ్యక్తులే ప్రధాన పాత్రను పోషించారు. వీరే కాకుండా ముసల్మానులు జయించిన ప్రాంతాకు చెందిన ఇతర ఈరానీ

నాయకులు లేదా వారి జాతి ప్రజలు కూడ ఈ కుట్రలో పాలుపంచుకొని ఉ ండ వచ్చును. హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ రజి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీబకర్‌ల సాక్ష్యాలను పరిశీలించగా వారి దృష్టిలో ఈ ప్రపంచ మంతయు రక్తమయముగా కనిపించింది. అందుకే మదీనాలో ఉన్నటు వంటి పరదేశీయులందరు ఈ కుట్రలో భాగస్వాములే అనే విషయం వారి మదిలో బలంగా నాటుకపోయింది. వారి అందరి చేతుల నుండి ఈ నేరపూరిత రక్తం కారుచున్నట్లు కనిపించింది. వెంటనే వారు తమ ఖడ్గాన్ని తీసుకున్నారు. అందరి కంటే ముందుగా హరమజాన్ మరియు జఫీనాలను తుదముట్టించారు. కథనములో ఈ విధముగా గలదు. ముందుగా వారు హరమజాన్‌ను పిలిచారు. వారు బయటికి రాగానే కొంచం నాతో రమ్ము, నా గుర్రాన్ని చూడుము అని అన్నా రు. ఆ తరువాత స్వయముగా వెనుకకు జరిగారు. ఆ తరువాత హరమజాన్ ముందుకు వెళ్ళగా ఖడ్గంతో వారిపై హజ్రత్ ఉబైదుల్లాహ్ దాడి చేశారు. ఆ ఖడ్గపు దాడిని చూసి హరమజాన్ వెంటనే లా ఇలాహా ఇల్లల్లాహు ను పఠించాడు. కథణములో మరల ఇలా గలదు. హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉ మర్ ఇలా అన్నారు. నేను హజ్రత్ ఉమర్ కుమారుడును. ఆ తరువాత మరల జఫీనాను పిలిచారు. అతడు హీరా ప్రాంతానికి చెందిన ఒక క్రైస్తవుడు. పైగా అతడు సఅద్ బిన్ అబీ వఖాస్ మరియు ఇతడు ఇరువురు ఒకే తల్లి పాలు త్రాగి పెరిగారు. ఈ బంధుత్వం వలనే సఅద్ అతనిని మదీనాకు తీసుకవచ్చాడు. అతడు ప్రజలకు చదవడం, వ్రాయడం నేర్పించేవాడు. నేను అతనిని కూడ ఖడ్గంతో హత్యచేయగా అతడు తన రక్తంతో తన రెండు కన్నుల మధ్యలో సిలువ గుర్తును వేసుకున్నాడు. హజ్రత్ అబ్దుల్లాహ్ యొక్క రెండవ సోదరుడు కూడ తన తండ్రి హత్య పట్ల చాలా కోపోద్రిక్తుడై ఉన్నాడు. అందరి కంటే ఎక్కువ కోపం ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ హఫ్సా రజియల్లాహు అన్‌హాకు ఉన్నది.

మొత్తానికి వారు చేసిన ఈ పనికి చట్టపరమైన అనుమతి వారికి లేకుండెను. ఏ వ్యక్తికి కూడ తన ప్రతీకారంను తీర్చుకోవడానికి గాని లేదా తన హక్కును స్వయముగా సాధించుకోవడానికి గాని అధికారం లేదు. ఇలాంటి వ్యవహారాలను తీర్మాణించే అధికారం కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాలు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లకే గలదు. వారు ప్రజలలో న్యాయబద్ధమైన తీర్మాణాలు చేసేవారు, నేరానికి తగిన పరిహారాన్ని విధించేవారు. అందుకే వారు న్యాయబద్ధమైన తీర్పులు ఇస్తూ, నేరస్థులకు జరిమానాలు కూడ విధించేవారు. అందువలన ఏ కుట్ర వలన తన తండ్రి ప్రాణాలు పోయాయో ఆయా కుట్రను గూర్చి అమీరుల్ మోమినీన్‌కు తెలియజేసి వారినుండి తీర్మాణంను కోరవలసి యుండెను. ఒకవేళ వారి పరిశీలనలో ఆ కుట్ర నిజమని తేలినచో వారు ప్రతీకారానికి తీర్పునిచ్చేవారు. ఒకవేళ ఆ కుట్ర నిజమని తేలనిచో ఆ అంశంలో నూతన ఖలీఫా మనస్సులో, అమీరుల్ మోమినీన్ మనస్సులో మరేదైన సంకోచం ఉన్నచో అట్టి సంకోచంకు అనుగుణముగానే శిక్షను విధించేవారు. లేదా అబూలూలూయే దోషి అని తీర్పునిచ్చేవారు. మొత్తానికి వారు చేసిన పనికి వారికి చట్టబద్ధమైన హక్కు లేకుండెను. సారంశమేమనగా ఒక కుట్ర మేరకే ఈ హత్య జరిగిందనడంలో ఎవరికి ఎలాంటి సంశయం లేదు. కాని అప్పుడు నెలకొన్న పరిస్థితుల వలన హజ్రత్ ఉస్మాన్ రజి వెంటనే ఈ హత్యను గూర్చి పరిశోధన చేయించలేదు. లేదా అప్పుడు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయో వాటిని గూర్చి ప్రారంభ రచయితలు ఏ మాత్రం ప్రస్తావించలేదు. నేటి కాలపు రచయితలు పురాతన వ్యాఖ్యాలను ఆధారము చేసుకొని చర్చలు జరుపుతున్నారు. పైగా వీరు చర్చలలో ప్రవేశపెట్టు ఆధారాలు కూడ బలమైన ఆధారాలే అని అర్థమవుతున్నాయి. ఎందుకనగా ఈ కుట్రకు పాల్పడిన వారు అంతటితోనే ఆగలేదు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ అలాంటి కుట్రకే బలైపోయారు. వీటి ద్వారా ఇస్లాం అభివృద్ధిని, విజయాలను అడ్డుకోవాలని, తమ ప్రతీకార జ్వాలలను చల్లార్చుకోవాలని ఇస్లామీయ శత్రువులు ఒక కుట్రకు పాల్పడినారు. ఆ కుట్రలో భాగంగానే హజ్రత్ ఉమర్ రజి హత్యగావించ బడ్డారు. నిజానిజాలు దేవునికే తెలుసు.

సహీ ముస్లింలో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. నా తండ్రిపై దాడి జరిగినప్పుడు నేను వారి ప్రక్కనే ఉన్నాను. ప్రజలు వారిని ప్రశంసించారు. ఆ తరుణంలోనే జజాకల్లాహు ఖైరన్ అనగా అల్లాహ్ తాలా మీకు ఉత్తమ ప్రతిఫలములను అందించుగాకా! అని పలికారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నేను ప్రతిఫలమును ఆశించువాడను, పైగా భయానికి గురిఅయ్యేవాడని అని అన్నారు. ఆ సమయంలో ప్రజలు మీఱ మాకు ఒక ఖలీఫాను నియమించండి అని విన్నవించుకున్నారు. అందుకు వారు రజి నేను మీ భారాన్ని ఈ జీవితంలోను, మృతి చెందిన తరువాత మోస్తాను. నాకు సమభాగంలో ప్రతిఫలములు లభించాలని నేను కోరుకుంటున్నాను అని తెలిపారు. అనగా నేను పట్టుబడకూడదు. నాకు ప్రతిఫలముగా ఏమియును అవసరం లేదు అని అర్థం. ఒకవేళ నేను ఎవరినైన నా ప్రతినిధిగా నియమించినచో నా కంటే పూర్వపు వారు, నా కంటే ఉత్తములు అనగా హజ్రత్ అబూబకర్ రజి కూడ ప్రతినిధిని నియమించారు. కావున ఒకవేళ నేను నియమించిన కూడ ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఒకవేళ నేను ప్రతినిధిని నియమించకుండానే వెళ్ళినచో వారు కూడ నా కంటే పూర్వము ప్రతినిధిని నియమించకుండానే వెళ్ళిపోయారు. ఇక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని అర్థం వారు ఎవరిని ప్రతినిధిగా నియమించలేదు. హజ్రత్ అబ్దుల్లాహ్ మరల ఇలా తెలిపారు. ఎప్పుడైతే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావనను తీసుకవచ్చారో అప్పుడే నేను వారు ప్రతినిధిని నియమించరని గ్రహించాను. సహీ ముస్లింకు చెందిన మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఆ కథనాన్ని కూడ హజ్రత్ ఇబ్నే ఉమర్ గారే ఉల్లేఖించారు. నేను హజ్రత్ హఫ్సా రజిను కలవడానికి వెళ్ళాను. వారు నాతో మీ తండ్రి ఎవరిని కూడ ప్రతినిధిగా నియమించరు అనే విషయం నీకు తెలుసునా? అని అన్నారు. అందుకు నేను వారు అలా చేయరు తప్పకుండా నియమిస్తారు అని అన్నాను. కాని మరల వారు అనగా హజ్రత్ హఫ్సా రజి వారు అలా నిచయించరు అని తెలిపారు. మరల ఇబ్నే ఉమర్ ఇలా తెలిపారు. అందుకు నేను హజ్రత్ ఉ మర్ రజితో ఈ విషయంను గూర్చి మరల అడిగి తెలుసుకోవాలని నిశ్చయించుకున్నాను. కాని నేను ఉదయం వరకు ఏమి మాట్లడకుండానే మౌనంగా ఉండిపోయాను. మరల వారు ఇలా తెలిపారు. నేను ప్రమాణం చేసినందున నా పరిస్థితి ఒక విధముగా పర్వతాన్ని మోస్తున్నట్లుగానే ఉన్నది. ఈ క్రమంలోనే నేను హజ్రత్ ఉమర్ సన్నిధికి తిరిగి చేరుకున్నాను. అప్పుడు వారు అనగా హజ్రత్ ఉమర్ రజి ప్రజలు ఏ స్థితిలో ఉన్నారు అని నన్ను అడిగి తెలుసుకున్నారు. అందుకు నేను ప్రజలు చర్చించుకుంటున్న విషయాన్ని గూర్చి వారికి తెలియజేశాను. ఆపై ప్రజలు ఈ విధముగా మాట్లాడుకోవడాన్ని నేను విన్నాను. కావున నిజానిజాలు ఏమిటో మిమ్ములను అడిగి తెలుసుకోవాలని ప్రమాణం చేసుకున్నాను. మీరు ప్రతినిధిని నియమించరని ప్రజలు భావిస్తున్నారు. ఆపై మరల నేను వారితో ఇలా అన్నాను. ఒకవేళ ఎవరైన మీ ఒంటెలను గాని, మీ మేకలను గాని మోపువారు ఉన్నచో అతడు మీ వద్దకు వచ్చి వాటిని మేపడాన్ని వదిలి వేసినచో వాటిని అతడు నాశనం చేసినట్లుగానే మీరు భావిస్తారు కదా!. అలాంటప్పుడు ప్రజల పర్యవేక్షణకు కూడ ఒకరి నియమాకం తప్పనిసరియే. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి నా మాటను ఏకీభవిస్తూ కొంత సమయం వరకు తమ తలను వంచి కూర్చున్నారు. ఆ తరువాత తలను ఎత్తి నా వైపు చూస్తూ ఇలా అన్నారు. వైభవోపేతుడైన అల్లాహ్‌యే తన ధర్మమును కాపాడుకొనును. ఒకవేళ నేను ఒకరిని ఖలీఫాగా నియమించనిచో ఇందులో తప్పు ఏముంది?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం కూడ ఎవరి ఖలీఫాగా నియమించలేదు కదా!. ఒకవేళ నేను ఖలీఫాను నియమించినచో కూడ ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఎందుకనగా హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాను నియమించారు. హజ్రత్ ఉమర్ రజి కుమారుడు మరల ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిల పేర్లను ప్రస్తావించినప్పుడు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధానంను అనుసరిస్తారని ఎవరిని కూడ ఖలీఫాగా నియమించరని నేనె అర్ధం చేసుకున్నాను. (సహి ముస్లిం, కితాబుల్ అమారత్, బాబ్ అల్ ఇస్తఖ్లాఫ్ వ తర్క హదీస్ 4714).

హజ్రత్ మిస్వర్ బిన్ మఖ్రమ ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజిను గాయపర్చినప్పుడు వారు బాధతో తల్లడిల్లిపోయారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి వారితో ఇలా అన్నారు. వారికి ధైర్యాన్నిచ్చారు. ఓ అమీరుల్ మోమినీన్! ఒకవేళ ఇలా ఉన్నచో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంలో ఉన్నారు. ఆ సమయంలో మీరు రజి ఎంతో గొప్పగా హుజూర్ (స)కు సహకరించారు. ఆ స్థితిలోనే అనగా ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీతో సంతోషంగా ఉన్న సమయంలోనే హుజూర్ (స) మీ నుండి దూరమైనారు. ఆ తరువాత మీరు హజ్రత్ అబూబకర్ రజికు తోడుగా నిలిచారు. ఆ సమయంలో కూడ మీరు వారికి ఎంతో గొప్పగా సహకరించారు. ఆ స్థితిలోనే అనగా హజ్రత్ అబూబకర్ రజి మీతో సంతోషంగా ఉన్న సమయంలోనే వారు రజి మీ నుండి దూరమైనారు. ఆ తరువాత మీరు ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మమేకమై ఉన్నారు. ఆ సమయంలో కూడ మీరు వారితో ఎంతో గొప్పగా వ్యవహరించారు. ఒకవేళ మీరు వారి నుండి దూరమవుచున్నచో నిశ్చయముగా వారు మీ పట్ల పూర్తి సంతృప్తితో ఉన్న సమయంలోనే దూరమవుచున్నారు అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి వారితో " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సాన్నిహిత్యంను గూర్చి మరియు హుజూర్ (స) హర్షాన్ని వ్యక్తపర్చు సందర్భమును గూర్చి నీవు ప్రస్తావించావు. దీనిని నేను కేవలం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహంగా భావిస్తున్నాను. అతడు నాపై కురిపించాడు. ఆపై నీవు హజ్రత్ అబూబకర్ రజి సాన్నిహిత్యంను గూర్చి మరియు వారు రజి హర్షాన్ని వ్యక్తపర్చు సందర్భాన్ని గూర్చి ప్రస్తావించావు. దీనిని కూడ నేను అల్లాహ్ తాలా యొక్క ఉపకారముగా భావిస్తున్నాను. అతడే నాకు ఉపకారం చేశాడు. ఇకపోతే నీవు నాలో చూస్తున్న ఈ చింతన అది మీ కోసం మరియు మీ మిత్రుల శ్రేయస్సుకు చెందినది. నేను నా విషయంలో ఏ మాత్రం చింతించడం లేదు. కేవలం మీ విషయంలో, మీ మిత్రుల విషయంలోనే చింతిస్తున్నాను. దేవుని ప్రమాణం! ఒకవేళ నా వద్ద ఈ భూమండల మంత బంగారము ఉన్నచో నేను తప్పకుండా ఆ బంగారాన్ని పరిహారముగా చెల్లించి దేవుడు నన్ను శిక్షించకు ముందే నేను ఆ శిక్ష నుండి మినహాయింపును పొందేవాడిని అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్హాబున్నబి స బాబ్ మనాకిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్... హదీస్ 3692).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వల యుబద్దిలన్నహుం మిన్ బఅది ఖౌఫిహిం అమ్న అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: " ఖలీఫాలు భయపడునటు వంటి ఏ ఆపద కూడ ఇప్పటి వరకు ఏ ఖలీఫాకు రాలేదు. ఒకవేళ వచ్చినకూడ అల్లాహ్ తాలా దానిని శాంతియుతముగానే మార్చినాడు. హజ్రత్ ఉమర్ రజి అమరులైన విషయంలో ఎలాంటి సందేహం లేదు. కాని సంఘటనలను పరిశీలించి చూసినచో హజ్రత్ ఉమర్ రజి భయంతో ప్రాణాలు కోల్పోలేదని, పైగా పదే పదే ఓ అల్లాహ్! నాకు అమరత్వంను ప్రసాదించుము, అది కూడ మదీనాలోనే అని నిరంతరం దుఆలు చేసేవారని తెలుస్తుంది. కావున ఒక వ్యక్తి తన జీవితమంతయు ఓ అల్లాహ్! నాకు అమరత్వంను ప్రసాదించుము అని దుఆలు చేస్తూ కాలన్ని గడిపిన తరువాత ఒకవేళ అమరులైనచో వారికి భయంకరమైన పరిస్థితులు ఎదురైనాయి కూడ అల్లాహ్ తాలా వాటిని శాంతియుత పరిస్థితులుగా మార్చలేదని మనం ఎలా చెప్పుకోగలము. ఒకవేళ నిజంగా హజ్రత్ ఉమర్ రజి మరణానికి భయపడినచో, ఆ తరువాత ఆ భయంతోనే మరణించినచో అప్పుడు వారి భయంకర స్థితులను అల్లాహ్ తాలా శాంతియుత స్థితిలోకి మార్చలేదని వాదించవచ్చును. కాని ఇక్కడ చూసినచో వారు మాత్రం ఓ అల్లాహ్! నాకు మదీనాలోనే అమరత్వంను ప్రసాదించుము అని పదే పదే దుఆలు చేస్తుండేవారు. అలాంటప్పుడు వారు మరణానికి భయపడేవారని ఇతరులెలా నిర్ధారించగలరు. కావున వారు మరణానికి భయపడలేదని, పైగా అమరత్వం కోసం పదే పదే దుఆలు చేసేవారని ఆ దుఆలను అల్లాహ్ కూడ స్వీకరించాడని తెలుస్తుంది. కావున ఈ సూక్తి ఆధారముగా వారి మనస్సు ఆందోళన చెందునంతగా వారు తన విషయంలో ఏ మాత్రం భయపడలేదని కూడ తెలుస్తుంది. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ సూక్తి ద్వారా తెలియు విషయమేమనగా, ఖలీఫాలు భయపడునటి వంటి ఏ ఆపదలు ఆవహించవు. ఎందుకనగా వారి భయాందోళ స్థితిని శాంతియుత స్థితిలోకి మార్చుతానని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. మొత్తానికి వారు అమరుడయ్యే అంశానికి భయపడక పోవడమేగాకా దానిని తన గౌరవంగా, ఉన్నత స్థాయిగా భావించుకున్నప్పుడు దానిని భయపడడం అనడం, ఆ భయం ఎందుకు ధైర్యముగా మారలేదని వాధించడం అర్ధరహిత మాటలనబడును." ఈ విషయాన్ని కూడ అర్ధం చేసుకోవాలి.

మరల వారు రజి ఇలా తెలిపారు. " నేను హజ్రత్ ఉమర్ రజి దుఆను గూర్చి చదివినప్పుడు నా మనస్సులో కల్గిన ఆలోచన ఏమిటనగా ఆ దుఆ యొక్క బహిరంగ భావం శత్రువులు మదీనాపై దాడి చేయడం, ఆ దాడి కూడ ఎంత తీవ్రముగా అనగా ముసల్మానులందరు నాశనమై పోవడం, మరల ఆ దాడి చేయువారు వర్తమాన ఖలీఫా వరకు చేరుకోవడం ఆపై వారిని హతమార్చడం. కాని అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్ రజిను దుఆను స్వీకరించాడు. అందుకు తగిన సామాగ్రిని ఇస్లాం వైభవానికి భంగం కల్గకుండా ఏర్పాటు చేశాడు. ఫలితముగా శత్రువులు మదీనాపై ఎలాంటి దాడులు చేయకుండానే మదీనాలో ఉంటున్న ఒక దుష్టుడు ముందుకు వచ్చి తన వద్ద ఉన్న చురకత్తితో వారిని హతమార్చాడు. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 378)

బానిసలకు స్వతంత్రమును కల్పించు విషయంలో ఇస్లామీయ బోధనలను గూర్చి హజ్రత్ ఉమర్ రజి అమతర్వమును ఆధారము చేసుకుంటూ అందుకు గల కారణాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా తెలిపారు: "ముందుగా మీరు ఉపకార దృక్పథంతో ఎలాంటి పరిహారంను తీసుకోకుండానే వారిని వదిలివేయండి అని ఆదేశించడం జరిగింది." అనగా బానిసలను విడుదల చేయుటకు పరిహారం తీసుకోకూడదు. " ఒకవేళ అలా విడుదల చేయాలని భావించనిచో పరిహారం చెల్లించు వారి నుండి పరిహారంను తీసుకొని వారిని విడుదల చేయుము అని మరల ఆదేశించడం జరిగింది. " ఏ బానిసైన " స్వయముగా పరిహారం చెల్లించు స్తోమతను కల్గియుండనిచో, అతని ప్రాంతీయ ప్రభుత్వం అతని విడుదల విషయంలో జోక్యం చేసుకోవడానికి ముందుకు రానిచో " అనగా ఆ బానిస ఏ ప్రాంతంలోనైతే పట్టుబడ్డాడో, ఆ ప్రాంత ప్రభుత్వాధికారులలో ఏ ఒక్కరు అతనిని విడిపించు కోవడానికి ముందుకు రానప్పుడు " అదే విధముగా అతని బంధువులు కూడ నిర్లక్ష్యం వహిస్తున్నచో అట్టి పరిస్థితులలో ఆ బానిస తానుగా కొన్ని దశలలో పరిహారంను చెల్లిస్తానని లిఖిత పూర్వకముగా ఒప్పందం చేసుకోవచ్చును. " ఆ తరువాత ఆ బానిస స్వయముగా తన పరిహారంను తానే చెల్లించు ఒప్పందం చేసుకోవచ్చును. " ఇలాంటి పరిస్థితులలో అతడు సంపాదించే సంపాదనలో ఒక కిస్తూకు సరిపడ నగదును తీసుకొని మిగిలిన సొమ్మును ఆ బానిసకు అప్పగించవలెను. పై నగదుకు ఆ బానిసయే అధికారియగును. " అనగా అతడు ఎంతైతే సంపాదిస్తాడో ఆ మొత్తంలో

ముందుగా కిస్తూ చెల్లించి ఆ తరువాత మిగిలిన ఆదాయానికి అతనికే అధికారం ఉండును. ఇది కూడ ఒక రకమైన స్వతంత్రత.

హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హును ఒక బానిసయే హతమార్చినాడు. ఆ బానిస కూడ ఇలాంటి ఒప్పందమునే వ్రాయించుకున్నారు. ఆ బానిస ఏ ముసల్మానుడి ఇంట్లో ఉండేవాడో ఆ ముసల్మానుడితో నేను ఒక్కరోజులో ఇంతగా సంపాదిస్తున్నాను. కావున మీరు నాతో నష్టపరిహారపు ఒప్పంద చేసుకోంది. నేను ప్రతి నెల ఒప్పందం మేరకు కొద్ది కొద్దిగా చెల్లించెదను అని అన్నాడు. అలా అతడు మొత్తానికి ప్రతి నెల చాలా చిన్న మొత్తంను చెల్లించునట్లుగా ఒప్పందమును కుదుర్చుకున్నాడు. ఆపై ఒకసారి అతడు హ్రజత్ ఉమర్ రజితో నా యజమాని నాపై చాలా ఎక్కువ పన్ను భారంను విధించాడు. కావున మీరు రజి దానిని తగ్గించండి అని విన్నవించుకున్నాడు. హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు అతని ఆధాయ వివరములను తెలుసుకోగా, అతనిపై విధించబడిన మొత్తానికి ఎన్నో రెట్లు అధికముగా ఆర్జిస్తున్నాడని తెలిసింది. ఆ విషయాన్ని నిర్ధారించుకున్న తరువాత హ్రజత్ ఉమర్ రజి అతనితో ఇలా అన్నారు. నీవు సంపాదన ముందు నీవు చెల్లించు మొత్తం చాలా తక్కువది. ఈ తీర్మాణంను విన్న తరువాత అతనికి చాలా కోపం వచ్చింది. పైగా అతడు తాను ఈరానీవాడైనందుకే మరియు తన యజమాని అరబ్‌కు చెందినవాడైనందుకే తనపై అధిక మొత్తంను కస్తూగా విధించారని భావించాడు. కావున ఈ కోపం వలన మరుసటి రోజు చురకత్తితో హ్రజత్ ఉమర్ రజిపై దాడిచేసి వారిని ముందుగా గాయపరిచాడు. ఫలితముగా హ్రజత్ ఉమర్ రజి మృతిచెందారు. " (ఇస్లామ్ కా ఇఖ్తిసాది నిజాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 28-29)

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: " ప్రపంచంలో రెండే రెండు వస్తువులు సన్మార్గం నుండి మానవున్ని మళ్ళించివేస్తాయి. లేదా తీవ్ర కోపానికి గురిచేస్తాయి. తీవ్ర కోపం కొన్ని సందర్భాలలో చిన్న చిన్న ఘటనల వలన కూడ కల్గుతుంది. హ్రజత్ ఉమర్ రజి కాలంను చూడండి. ఒక చిన్న సంఘటన వలన ఆవేశం పెరిగిపోయింది. అది ఇస్లామీయ ప్రపంచానికి ఎంత పెద్ద నష్టాన్ని చేకూర్చినచో కూడ చూడండి. నాకు తెలిసినంత వరకు దాని ప్రభావం నేటి వరకు కూడ కొనసాగుతూనే ఉన్నది. హ్రజత్ ఉమర్ రజి కాలంలో ఒక వ్యాజ్యం వారి ముందుకు వచ్చింది. ఒక ముసల్మానుడి బానిస చాలా అధికముగా సంపాదించేవాడు. కాని యజమానికి చాలా తక్కువగా ఇచ్చేవాడు. హ్రజత్ ఉమర్ రజి ఆ బానిసను పిలిపించారు. ఆపై నీ యజమానికి అధికముగా చెల్లించుము అని ఆదేశించారు. ఆ కాలంలో చేతి వృత్తివారులు చాలా తక్కువగా ఉండేవారు. అందుకే కమ్మరి మరియు వండ్రంగి వారికి చాలా ఎక్కువ డిమాండ్ ఉండేది. ఆ బానిస పిండిని పట్టు మిషన్‌ను తయారు చేసేవాడు. ఆ విధముగా అతడు చాలా ఎక్కువగా సంపాదించేవాడు. హ్రజత్ ఉమర్ రజి 3.50 అణాలను అతని యజమానికి చెల్లించమని ఆదేశించారు. ఇది ఎంత చిన్న మొత్తమో చూడండి. కాని హ్రజత్ ఉమర్ రజి తప్పుడు తీర్పును ఇచ్చాడని అతడు భావించాడు. ఫలితముగా అతని మనస్సులో కోపం పెరిగిపోయింది. మరొక సందర్భములో హ్రజత్ ఉమర్ రజి మాకు కూడ పిండిని పట్టు మిషన్‌ను తయారు చేయుము అని కోరినారు. అందుకు అతడు చాలా బాగా నడిచే పిండి మిషన్‌ను నేను తయారు చేసి ఇస్తాను అని అన్నాడు. అతడి మాటలు విని మరొక వ్యక్తి హ్రజత్ ఉమర్ రజితో ఇతడు మిమ్ములను హెచ్చరిస్తున్నాడు అని విన్నవించుకున్నాడు. " ఈ ఘటన మొదట తెల్పిన సంఘటనకు ఇంచు మించుగా ఉన్నది. కావున ఈ ఘటనయే అయి ఉండవచ్చును మొత్తానికి ఇది కూడ ఆ బానిస ఘటనే. " అందుకు హ్రజత్ ఉమర్ రజి అతని మాటల ద్వారా అలా అనిపించడం లేదు కదా! అని అన్నారు." ఇంతకు ముందు తెల్పిన కథనములో హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలాయే అతడు నన్ను హెచ్చరిస్తున్నాడు చూడుము అని గలదు. " మొత్తానికి అతని స్వరం హెచ్చరికతో కూడిన స్వరం. చివరికి ఒక రోజు హ్రజత్ ఉమర్ రజి నమాజ్ చదివించుతుండగా ఆ బానిస వచ్చి హ్రజత్ ఉమర్ రజిపై చురకత్తితో దాడి చేసి వారిన హతమార్చినారు. " హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి " హ్రజత్ ఉమర్ రజి కోట్లాది ప్రజలకు చక్రవర్తిగా కొనసాగుచున్నారు, చాలా పెద్ద విస్తిరణంతో కూడిన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. ముసల్మానులకు ఎంతో ఉత్తమమైన మార్గదర్శం చేయువారు. కాని వారిని కేవలం మూడున్నర అణాల కోసం హత్య చేశాడు. కాని ఇక్కడ చూడవలసిన విషయమేమనగా, ఉద్రేక స్వభావం గలవ్యక్తి మూడున్నర లేదా రెండు అణాలు అని చూడదు. అతడు కేవలం తన దాహాన్ని తీర్చుకోవాలని చూస్తుంటాడు. వారి స్వభావం కేవలం కోపానికే పరిమితమై ఉంటుంది. అలాంటి సమయంలో వారు తన గురించి గాని, ఎదుటి వారి గురించి గాని ఏ మాత్రం ఆలోచించరు. హ్రజత్ ఉమర్ రజిను హత్యచేసిన వ్యక్తితో ఇంత దుష్టత్వానికి ఎందుకు నీవు ఒడిగట్టావు? అని అడుగగా, వారు నాకు వ్యతిరేకముగా తీర్పునిచ్చారు అందుకే నేను వారిని హత్యచేశాను అని సమాధానం ఇచ్చారు. "

గతంలో ఈ విషయం ఇంత స్పష్టముగా ప్రస్తావించబడలేదు. బహుశా అతడిని పట్టుకునే ప్రయత్నంలో కొంత సమయం దొరికి ఉండవచ్చును. ఆ సమయంలో అతడు నాకు వ్యతిరేకముగా తీర్పునిచ్చినందుకే నేను వారిని హత్యచేశానని చెప్పి ఆ తరువాత ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చును. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పినారు. " నేను ఆ భయంకరమైన ఘటనను తెల్పుచూ ఇలా అన్నారు. ఆ ఘటన యొక్క ప్రభావం నేడు కూడ ఇస్లాంపై మనకు కనిపిస్తున్నది. అది ఎలా అనగా, నిజానికి మరణం అందరికి వస్తుంది. కాని ఆరోగ్యంగా ఉన్నప్పుడు మరణం వస్తుందని ఎవరు ఊహించరు. కాని ఆరోగ్యం క్షీణిస్తున్నప్పుడు బలం తగ్గిపోతున్నప్పుడు మానవులు తరువాత జరుగబోయే విషయాల కోసం ఆలోచిస్తుంటారు. ఈ విషయాలను గూర్చి వారు ఒకరు మరొకరితో చర్చించకపోయినను, ఇక ముందు ఏమి చేయాలి? అనే ఆలోచనలు వారికే స్వయముగా కల్గుతుంటాయి. అందుకే ఇమాం మృతి చెందగానే ప్రజలు జాగ్రత పడుతుంటారు. హ్రజత్ ఉమర్ రజి ఇంకా ఆరోగ్యముగానే ఉన్నారు. వారి వయస్సు 63 సంవత్సరాలు అయినను హ్రజత్ ఉమర్ రజి ఇంత త్వరగా మృతి చెందుతారని అనుచరులు ఎన్నడు ఆలోచించలేదు. అందుకే వారు తరువాత జరుగబోయే విషయాలను గూర్చి ఆలోచించలేదు. కాని హ్రజత్ ఉమర్ రజి హఠాత్తుగా మరణించడం వలన చాలా పెద్ద సమస్య ఎదురైనది. ఆ సమయంలో ముసల్మానులు మరొకరిని తమ ఇమాంగా స్వీరించుటకు సిద్ధముగా లేరు. ఈ అజాగ్రత వలన ప్రజలకు హ్రజత్ ఉస్మాన్ రజితో ఉండవలసినన్ని ప్రేమాభిమానాలు లేకపోయాయి. ఆ కారణం చేతనే ఇస్లాం పరిస్థితి చాలా భయంకరముగా మారిపోయింది. హ్రజత్ అలీ సమయంలో పరిస్థితులు ఇంకా భయంకరముగా మారిపోయాయి." (ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 11, పుట 240-241)

ఆ తరువాత కొనసాగిన అల్లరులు కూడ ఈ కారణం చేతనే ఏర్పడ్డాయి. వారి దృష్టిలో ఈ కారణమే అయ్యి ఉండవచ్చును.

అల్లరుల కాలంలో కొంత మంది నమాజ్ సమయంలో కాపల దారులుగా నిలబడడం కూడ తప్పనిసరి. ఈ విషయాన్ని కూడ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఈ కోణంలోనే హ్రజత్ ఉమర్ రజి అమరత్వపు ఘటనను తెలిపారు. " ఖుర్‌ఆన్ మజీద్ ఎంతో స్పష్టముగా ఇలా ఆదేశిస్తుంది. రక్షణ కొరకు ముసల్మానులలో సగం మంది నిలబడండి. ఇది యుద్ధ సమయానికి చెందిన ఆదేశమే అయినప్పటికి కాని ఒక సమాజాన్ని కాపాడటానికి ఈ ఆదేశాన్ని తప్పకుండా పాటించాలి. కాని ఈ ఆదేశం ద్వారా చిన్న చిన్న అల్లరుల కాలంలో కూడ కొంత మంది నమాజ్ సమయంలో కాపాలదారులుగా నిలబడినచో ఎలాంటి తప్పులేదు. ఒక విధముగా చెప్పదలచినచో తప్పకుండా నిలబడాలి. " దీనిని ఎలా పాటించాలి?. అనే విషయాన్ని తెల్పుచూ ఇలా అన్నారు. " ఒకవేళ యుద్ధ సమయంలోనే

వెయ్యిమందిలో 500ల మంది రక్షణ కొరకు నిలబడినచో చిన్న చిన్న అల్లరుల సమయంలో వెయ్యి మందికి 5 నుండి 10 మంది వరకు కాపలదారులుగా నిలబడలేరా?. నిలబడలేరని చెప్పడం చాలా సిగ్గు చేటు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా విషయంలో ఏం జరిగింది?. వారు నమాజ్ చదివిస్తున్నారు. ముసల్మానులు కూడ నమాజ్‌లోనే లీనమై ఉన్నారు. ఒక దుష్టుడు ఆ సమయాన్ని తన దాడికి అనువైనదిగా భావించుకున్నాడు. అలా ముందుకు వచ్చి వారిపై చురకత్తితో దాడి చేశాడు. ఈ ఘటన జరిగిన తరువాత కూడ ఎవరైన నమాజ్ సమయంలో కాపాలదారులుగా నిలబడడం నమాజ్ విధానానికి వ్యతిరేకం అని అభిప్రాయపడినచో అతడు కేవలం తన మూర్ఖత్వంను ప్రదర్శించడం తప్ప మరేమి లేదు. అతని పరిస్థితి ఆ మూర్ఖుడితో పోలినట్లుగా ఉంటుంది. ఒక యుద్ధం ఒక వ్యక్తి పాల్గొన్నాడు. ఒక బాణం వచ్చి అతనికి తగిలింది. దాని వలన రక్తం కారసాగింది. అందుకు అతడు వెంటనే మైదానం నుండి పారిపోయి రక్తాన్ని తూడ్చుకుంటూ ఇలా అన్నాడు. ఓ అల్లాహ్! దీనిని కలగా మార్చుము. .......చరిత్రను చూసినచో తెలియునదేమనగా, ఒక సందర్భములో అనుచరులు తమ సురక్షణ చర్యలు తీసుకోకపోవడం వలన వారికి చాలా సమస్యలు ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఈజిప్ట్‌ను జయించినతరుణంలో వారు ఒక చోట నమాజ్ చదువుచున్నారు. ఆ సమయంలో కాపాల దారులను నియమించలేదు. ముసల్మానులు ఆ సమయంలో పూర్తిగా నిర్లక్ష్యముగా ఉంటారని శత్రువులు తెలుసుకొని ముసల్మానులు సజ్దాలో ఉన్న సమయంలో ఒక్కసారిగా దాడి చేయుటకు ఒక రోజును నిర్ణయించుకొని వారు ముసల్మానుల తలలు కోయడం ప్రారంభించారు. ఆ ఒక్క రోజు కొన్ని వందల ముసల్మానుల మృతిచెందినట్లు చరిత్ర చెబుతుంది. ఒకరి తరువాత మరొకరి తల నేలపై పడుతూనే ఉండిపోయింది. అసలు ఏం జరుగుతుందో కూడ తెలుసుకునే సమయం ప్రక్కన ఉన్న అనుచరుడికి లేకుండెను. అలా చాలా నష్టం ముసల్మాను సైన్యానికి చేకూరింది. హజ్రత్ ఉమర్ రజి ఈ విషయం తెలియగానే మిమ్ములను మీరు కాపాడుకోవాలనే ఆలోచన కూడ మీకు తట్టలేదా? అని వారు అమర్ బిన్ ఆస్ రజిను చాలా కోపగించుకున్నారు. కాని మదీనాలో కూడ వారితో అలాగే జరుగవలసి వస్తుందని వారు గ్రహించలేక పోయారు. ఈ ఘటన తరువాత అనుచరులు నమాజ్ సమయంలో కూడ రక్షణ చర్యలు చేపట్టేవారు.”

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 16, పుట 68-69).

హజ్రత్ ఉమర్ రజి అప్పును గూర్చి గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. వారు రజి ముందుగా తెలుసుకున్నారు, ఆ తరువాత తన కుమారుడితో ఇలా అన్నారు. ఈ విషయంలో వారు తమ కుమారుడు ఇలా అన్నారు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి నాకు ఎంత అప్పు ఉన్నదో చూడు. అందుకు వారి కుమారుడు లెక్కచేసి చూడగా, 86వేల దిర్హములు అప్పుగా ఉన్నట్లు తెలిసింది. వారు రజి ఇలా అన్నారు: ఓ అబ్దుల్లాహ్! ఒకవేళ ఉమర్ వారసుల సంపద ఈ అప్పును తీర్చినచో ఆ సంపదతోనే ఈ అప్పును తీర్చుము. ఒకవేళ వారి సంపద చాలనిచో అబూ అద్ది బిన్ కఅబ్‌ను అడిగి తీసుకొనుము. ఒకవేళ వారు కూడ తీర్చలేని పరిస్థితులలో ఖురైష్‌లను సహాయము కోరుము. అంతేగాని మరెవరిని సహాయంను కోరకుము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 257, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )

ఎంతో సాధారణ జీవితాన్ని జీవించే హజ్రత్ ఉమర్ రజి ఇంతగా తనకోసం ఖర్చుచేసి ఉండరనే విషయాన్ని అనుచరులకు తెలుసుకున్నారు. ఇంత మొత్తంలో ఉన్నటు వంటి అప్పు వారు కేవలం ఆపన్నహస్తులకు, నిరుపేదలకు సహాయం అందించుటకే ఖర్చు చేసి ఉంటారని అర్థం చేసుకున్నారు. అందుకే అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మీరు బైతుల్ మాల్ నుండి అప్పు తీసుకొని మీ స్వంత అప్పును ఎందుకు తీర్చలేక పోవుచున్నారు?. అందుకు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్ క్షమించుగాకా!. మీరు మీ మిత్రులు నా మరణం తరువాత మేము మా భాగాన్ని కూడ హజ్రత్ ఉమర్ కోసం వదిలి వేశాము అని చెప్పుకోవాలని నీవు భావిస్తున్నావా?. ఇప్పుడు నీవు నాకు మనశ్శాంతిని చేకూర్చుతున్నావు. కాని నా తరువాత అది ఎంత పెద్ద సమస్యను సృష్టిస్తుందో నీకు తెలియదా? దానిని చెల్లించనంత వరకు నాకు మోక్షమే లభించదు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి తన కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ తో ఈ విధముగా అన్నారు. నా అప్పును తీర్చే బాధ్యతను నీవు తీసుకొనుము. అందుకు వారు ఆ బాధ్యతను తీసుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి సమాధి చేయబడక ముందే వారి కుమారుడు షూర సభ్యులను, అన్సార్‌లలో కొందరిని తాను తీసుకున్న బాధ్యతకు సాక్షులుగా ప్రకటించారు. హజ్రత్ ఉమర్ రజి సమాధి చేయబడిన తరువాత మరసటి జుమా రాక ముందే వారి కుమారుడు ఆ అప్పుకు చెందిన నగదును తీసుకొని హజ్రత్ ఉస్మాన్ రజి వద్దకు చేరుకున్నాడు. కొంత మంది సాక్ష్యుల ముందు అప్పును తీర్చివేశారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )

అప్పును తీర్చు విషయంను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. వఫా ఉల్ వఫా పుస్తకంలో ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా పేర్కొన్నారు. హజ్రత్ ఉమర్ రజి మరణం సమీపించునాటికి వారికి కొంత అప్పు ఉండేది. అందుకు వారు హజ్రత్ అబ్దుల్లాహ్ మరియు హజ్రత్ హస్సా రజిలను పిలిపించారు. నాకు కొంత అప్పు ఉన్నది. దానిని మీరు చెల్లించండి. అందుకోసం మీరుఈ ఇంటిని అమ్మివేయండి. ఒకవేళ ఇంకా ఏమైన అప్పు మిగిలినచో బనూ అద్ది వారిని సహాయంను కోరండి. ఒకవేళ వారి సహాయం చాలని ఖురైష్‌లతో కాకుండా మరెవరితో కూడ సహాయంను కోరకండి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ హజ్రత్ ఉమర్ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ముఅవియా రజి వద్దకు చేరుకున్నారు. హజ్రత్ మూఅవియా హత్రజ్ ఉమర్ ఇంటిని కొనుగోలు చేశారు. దానిని దారుల్ ఖజా అని పిలిచేవారు. ఆ ఇంటిని అమ్మివేసి హజ్రత్ ఉమర్ రజి అప్పును తీర్చినారు. అందుకే వారు ఆ ఇంటిని దారుల్ ఖజాయి, దైనే ఉమర్ అని పిలుచుకునేవారు. అనగా హజ్రత్ ఉమర్ రజి అప్పును తీర్చినటు వంటి ఇల్లు. (వఫాఉల్ వఫా బ అఖ్బార్ దారుల్ ముస్తఫా అల్లామా నూరొద్దీన్ సంపుటి 1, భాగం 2, పుట 222, )

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

.....................ఖుత్బా సానియా................

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలములో సాధించిన విజయాల ప్రస్తావన కొనసాగుతుంది. హజ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రను రచించిన ఒక రచయిత అల్లామా షుబ్లీ నుఅమాని హజ్రత్ ఉమర్ విజయాలనుగూర్చి, అందుకు దోహదపడిన, సహకరించిన అంశాలను గూర్చి ఈ విధముగా వ్రాసారు. కొంత మంది ఎడారి ప్రజలు ఫారిస్ మరియు రోమన్ సామ్రాజ్యాలను ఎలా తలక్రిందులు చేయగలిగారు.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(2వ పేజి తరువాత ) హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద విస్మరించలేని ఒక సజీవ మహిమ. 4 మే 2006 గురువారము. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ పశ్చిమ దేశముల పర్యటనలో భాగంగా ఫిజిలో యుండిరి. రాత్రి సమయం సుమారు 2:30 లేదా 3:00 గం॥లు. రబ్వా, లండన్, ప్రపంచ ఇతర దేశముల నుండి ఫోన్లు వచ్చుచున్నవి. ఇప్పుడు టి.వి. లో ప్రసారమగుచున్న వార్తల అనుసారము ఫిజి వెంట యున్న టోంగా దివిలో పెద్ద సునామి వచ్చినది. ఈ సునామి లక్షలాది మందిని ముంచి వేసిన, ప్రపంచములోని అనేక దేశములను నాశనము చేసిన ఇండోనేషియా సునామి కంటే పెద్దది. ఉ॥ 4.30 గం॥లకు హుజూర్ ఫజర్ నమాజ్ చదివించుటకు బయటికి వచ్చినప్పుడు హుజూరె అన్వర్ సేవలో తుఫాను గురించి నివేదిక అందించినారు. యోగక్షేమాలు తెలుసుకొనుటకు ఫోన్ ద్వారా వచ్చిన సందేశముల గురించి చెప్పనైనది. హుజూరె అన్వర్ ఫజర్ నమాజ్ చదివించిరి. దీర్ఘ సజ్దాలు చేసిరి. దేవుని ఆస్థానములో యాచించిరి. నమాజ్ ముగించుకొని దేవుని మసీహ్ ఖలీఫా జమాఅత్ సభ్యులనుద్దేశించి “బాధ పడకండి! అల్లాహ్ తఆలా అనుగ్రహించును. ఏమి కాదు” అనిరి.

అనంతరం హుజూరె అన్వర్ హోటల్ తిరిగి వెళ్లి పోయిరి. తిరిగి వచ్చిన తరువాత మేము టి.వి.ఆన్ చేయగా ఈ సునామి శక్తి తగ్గుతున్నదని వార్తలు ప్రసారం కావడం మొదలైనది. నెమ్మ నెమ్మదిగా దాని తీవ్రత ముగియుచున్నది. దాదాపు 2 లేదా 2:30 గం॥లలో ఈ సునామి పూర్తిగా అంతమైనదని వార్తలు వచ్చినవి. ఆ రోజు ప్రపంచము ఒక విచిత్ర దృశ్యము చూచెను. రాబోవు కొన్ని గం॥లలోనే లక్షలాది మందిని నాశనము చేసే, మొత్తం ప్రాంతమును భూమి నుండి అంతము చేసియుండే సునామిని వర్తమాన ఖలీఫా దుఆతో కొన్ని గం॥లలోనే అల్లాహ్ తఆలా అంతము చేసెను. ఆ రోజు ఫిజి పత్రికలలో సునామి దాటిపోవుట మహిమ కంటే తక్కువ కాదని వార్తలు ప్రచురించిరి. నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను, ఇందుకు సాక్షిని ఇది వర్తమాన ఖలీఫా దుఆ మహిమతోనే సాధ్యమైనది. కనుక నేడు జమాఅత్ ప్రగతి అహ్మదియ్యా ఖిలాఫత్‌తో జోడించబడినవి. ప్రపంచ జీవితము అహ్మదియ్యా ఖిలాఫత్‌తో జోడించబడెను.

నేడు అహ్మదియ్యా జమాఅత్ ప్రతి సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల సత్యమునకు సాక్షి. దైవ సాక్ష్యము! నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాకు సహాయముగా మరొక నాలుక మాట్లాడుచుండగా మనము స్వయముగా మన కనులతో చూచితిమి. తమ చెవులతో వింటిమి. ఖలీఫతుల్ మసీహ్ చేతుల శక్తికి మరొక హస్తము నడుచుచుండగా ప్రపంచము మొత్తం చూచుచున్నది. ప్రపంచములోని పెద్ద పెద్ద పార్లమెంట్ భవనములు ఈ పవిత్ర ఉనికి వెనుక దేవుని హస్తమున్నదని, దేవుని ద్వారా సహాయము పొందుచున్నారని సాక్ష్యమిచ్చుచున్నవి.

కనుక నేడు మనము ఎంతో అదృష్టవంతులము. ప్రతి రోజు మనము మన కనులతో మన ప్రియమైన యజమాని హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా గొప్ప నాయకత్వములో జమాఅత్ ప్రగతి, విజయముల దృశ్యములను చూస్తున్నాము. నిలబడుము! తమ ప్రతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక ప్రగతి కొరకు ఖిలాఫత్ పాదములలో తమ తల వంచుము. ఖలీఫతుల్ మసీహ్ చేతులలో తమ ఉనికిని స్నానము చేయించేవాని చేతిలో భౌతికకాయం యున్నట్లు అప్పగించుము. ఇందులోనే మన ప్రగతికి నమ్మకము గలదు. దుఆ గురించి ఆదేశించుచు ఖలీఫతుల్ మసీహ్ ఇట్లనిరి.

“అతడు నిజమైన వాగ్దానముల దేవుడని గుర్తుంచుకొనుము. అతడు నేడు అతని ప్రియమైన మసీహ్ జమాఅత్‌పై హస్తము వాల్చియున్నాడు. అతడు మనలను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు. గత ఖిలాఫత్‌లలో చేసినట్లు అతడు నేడు తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను పూర్తి చేయుచున్నాడు. గతములో ప్రసాదించినట్లే ఇప్పుడు కూడ ప్రసాదించుచున్నాడు, ప్రసాదించును. ఇన్షాఅల్లాహ్. కాని అవసరమున్న విషయమేమనగా ఒకరు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించక స్వయముగా మోసపోకూడదు. తన అంతమును చెడగొట్టుకోకూడదు. దుఆలు చేయుచు అతని వైపు మోకరిల్లుచు, అతని శుభమును యాచించుచు అతని ఆస్థానమున పడి యుండుము. ఈ దృఢమైన కడియమును పట్టుకొని యున్నచో ఎవరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక! (ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 354)

అల్లాహ్ తఆలా సదా మనందరిని ఖిలాఫత్‌తో అనుబంధము కలిగియుండి, ధార్మిక సేవలను చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్.

وَآخِرُ دَعْوَانَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِیْنَ

**మహిళల స్థాయి:-**

అరబ్‌లో మహిళలకు సామాజిక పరంగా సముచిత స్థానం ఉండేది కాదు. సాధారణముగా మహిళలకు తమ భర్తను ఎంచుకోనే అధికారం ఉండేది. కాని ఆ అధికారం వివాహం తరువాత అనధికారముగానే ఉండేది. తెలివిగల మహిళలు తమ భర్తలను తమ ఆధీనంలో ఉంచుకునేవారు. యుద్ధాలలో కూడ మహిళలు పురుషుల వెంట వెళ్ళేవారు. యుద్ధంలో సైనికులను రెచ్చగొట్టడం, గాయపడిన వారికి చికిత్స చేయడం వంటివి మహిళల బాధ్యతలు. మహిళలు కవితలు కూడ వినిపించేవారు. మూర్ఖత్వపు కాలములో ఖున్సా అనే మహిళ కవిత్వంలో చాలా ప్రాముఖ్యతను చాటుకున్నది. తరువాత కాలంలో ఆ మహిళ ఇస్లాంను స్వీకరించినది.

ఆకాలంలో మహిళలకు ముసుగు ధరించడం వంటి ఆచారము ఉండేవి కాదు. ముసుగు లేకుండానే తిరుగుచుండేవారు. బహుభార్యత్వానికి ఒక పరిమితి ఉండేది కాదు. ఒక వ్యక్తి ఎంతమందినైన వివాహం చేసుకోవచ్చును. కొన్ని సందర్భాలలో తండ్రి వివాహం చేసుకున్న పర మహిళలను ఆ కొడుకులు వారసత్వంగా భావించుకునేవారు. కొన్ని ప్రాంతాలలో స్వంత అక్కచెల్లలను కూడ వివాహం చేసుకునేవారు. కాని అరబ్‌కు చెందిన గౌరవప్రదమైన వంశీయులు ఇలాంటి వివాహాలను తప్పు పట్టేవారు. అరబ్‌లో విడాకులు సర్వసాధరణముగా కొనసాగేవి. భర్త ఎప్పుడు అనుకుంటే అప్పుడే భర్యకు విడాకులు ఇచ్చేవాడు. బాలికలను కొన్ని ప్రాంతాలలో సజీవంగా సమాధి చేసేవారు. కాని ఇలా కొన్ని తెగల వారే చేసేవారు. అంతేగాని అరబ్ మొత్తం ఇలా చేసేవారు కాదు.

మహిళలకు వారసత్వ హక్కు ఉండేది కాదు. భర్త ఆస్థిలో భార్యకు హక్కు ఉండేది కాదు. చివరికి ఎవరికైన కొడుకులు లేనిచో వారు చనిపోయిన వెంటనే ఆ వ్యక్తి ఆస్థిని అతని సోదరులు తీసుకవెళ్ళేవారు. మృతుని భార్య మరియు అతని కుమార్తెలు ఖాళి చేతులతో ఉండేవారు.

**ఆచార వ్యవహారాలు:-**

ఇస్లాం ఆవిర్భవించడానికి ముందు అరబ్ దేశంలో అనేక మతాలకు చెందిన ప్రజలు ఉండేవారు. వారు విభిన్న సంసృతి, సంప్రదాయాలను కల్గి ఉండేవారు. కాని అలవాట్లు మరియు గుణగణాల రీత్య అరబ్ ప్రజలందరు ఒకే జాతిని పోలినట్లుగా ఉండేవారు.

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆన్‌లైన్ సమావేశాలు, భేటి కార్యక్రమాలు.

(44వ సంచిక తరువాత )

మరల హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా తెలిపారు: ఏ వయస్సుకు చెందినవారు ఎంత మంది ఉన్నారు అనే విషయం తెలిసినప్పుడే మీరు వారికి సెలబస్‌ను పంపించగల్గుతారు. ఆ తరువాతే వారికి పరీక్షలు నిర్వహిస్తారు. మీరు సెలబస్‌ను చదివించడం లేదా?. ప్రస్తుతం 21 సంవత్సరాల వయస్సుగల వఖ్ఫే నౌ వారి కోసం కూడ సెలబస్‌ను తయారు చేశారు. మరి మీరు వఖ్ఫే నౌ వారందరికి సెలబస్‌ను అందజేశారా? అని ప్రశ్నించగా, అందుకు సెక్రటరి వఖ్ఫేనౌ హుజూర్ అందజేస్తాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ " అందజేస్తారా " అంటే ఇప్పటి వరకు అందజేయ లేదని అర్థం. పని చేసే విధానం ఇది కాదు. నాకు నామమాత్ర రిపోర్ట్‌లతో పని లేదు. వాస్తవంగా ఏం పని జరిగింది? అనే విషయమే కావాలి. 15 సంవత్సరాల బాలబాలికల వివరాలు కావలెను. వారిలో ఎంత మంది పాఠశాలలకు వెళ్ళుచున్నారు?, ఎంత మంది చదువును మానేశారు?, పై చదువులు చదివే యువత ఏ ఏ యూనివర్సిటీలలో ప్రవేశాలు పొందారు? ఏ ఏ కోర్స్‌లను వారు చదువుచున్నారు?, వారికి గైడ్ లైన్స్ దొరుకుచున్నాయా? లేదా? అనే వివరాలు కావాలి. కేవలం నలుగురు బాలురను జామిఅకు పంపించడం వలన మన పిల్లలు జామిఅకు వెళ్ళుచున్నారని సంతోషించడంతో మన లక్ష్యం నెరవేరదు. ఎంత మంది డాక్టర్ చదివారు?, ఎంత మంది టీచర్‌లు అయ్యారు?, వారు ఎప్పటి నుండి జమాఅత్‌కు సేవలందించడం కోసం ముందుకు రాబోతున్నారు?, ఇతరులు ఏ ఏ సబ్జెక్టులు చదువుచున్నారు?, ఎంత మంది యువకులున్నారు?, ఎంత మంది యువతులున్నారు?, ఈ వివరములన్నియు మీ వద్ద ఉండాలి. మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: సరైన సంఖ్యాను తెల్పునట్లుగా పని చేయండి. వారు జమాఅత్ సేవచేయుటకు సిద్ధముగా ఉన్నారా? లేరా? అనే విషయాన్ని కూడ గమణించండి. సేవ చేయాలనుకుంటున్నారా? లేక కేవలం టైటిల్ కోసం చూస్తున్నారా?. ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలి. ఆపై వారు ఆయా వర్గాలకు చెందిన వారని, ఫలాన ఫలాన కోర్సులు చదువుచున్నారని, ఫలాన వారు కోర్సును పూర్తి చేశారని పొందుపర్చుకోవాలి. ఆ తరువాత వీరిలో ఎంతమంది జమాఅత్‌కు సేవలందించుటకు సిద్ధముగా ఉన్నారు?, ఒకవేళ ఉన్నచో వెంటనే జాయిన్ అవుతారా? లేదా కొంత అనుభవాన్ని పెంచుకున్న తరువాత జాయిన్ అవుతారా?, వారు తమ కోర్సును పూర్తి చేసుకున్న తరువాత పై చదువులకు గాని, ట్రైనింగ్ కోసంగాని నా నుండి అనుమతిని తీసుకున్నారా? లేదా?. లేక మా కోర్సులు పూర్తి అయినాను, కావున ఇక మీదట మాకు ఎలాంటి మార్గదర్శకాలు ఇస్తున్నారు?, మేము ఏం చేయాలి?, మేము మా పనిని చేసుకోవాలా? లేకా జమాఅత్‌కు గాని, వ్యవస్థకు గాని మా అవసరం ఉన్నదా? లేదా? అని తెలుసుకోవడానికి నాకు లేఖలు వ్రాసారా? లేదా? తెలుసుకోవాలి. ఈ వివరాలన్ని మీరు సేకరించి మీ వైపున మాకు పంపినచో ఆ తరువాత ఏమి చేయాలి అనే విషయంలో మేము మార్గదర్శకాలు పంపిస్తాము. ఒకవేళ మీరు సెక్రటరీలుగా ఉంటూ జాతీయ స్థాయిలోగాని, ప్రాంతీయ స్థాయిలో గాని సరిగా పని చేయనిచో వర్తమాన ఖలీఫాకే విధముగా వారి సమాచారం తెలుస్తుంది?. చాలా పనులు చేయవలసి యున్నది.

సెక్రటరీ తాలీమ్‌కు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా సూచనలు ఇచ్చారు. మీ వద్ద విద్యార్థుని విద్యార్థుల పూర్తి వివరాలు ఉండాలి. వాటిని అనుసరించి వారు ఏ విధముగా పై చదువులు చదవాలో వారికి గైడ్‌లైన్ చేయండి. ఏ ఏ శాఖలలో జమాఅత్‌కు అవసరాలు ఉన్నాయో తెలుపండి. వాటిని నెరవేర్చడం కోసం ఏ ఏ కోర్సులు తీసుకోవాలి. వఖ్ఫేనౌ సెక్రటరీ వఖ్ఫే నౌ బాలబాలికలకు గైడ్‌లైన్ చేయండి. మిగిలిన జమాఅత్ బాలబాలికలకు సెక్రటరీ తాలీమ్ గైడ్‌లైన్ చేయండి.

సెక్రటరీ తర్బియత్ (శిక్షణ నిర్వాహకుల)కు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఇంట్లో సామూహికముగా 5 పూటల నమాజ్‌ల పరంపర కొనసాగుతుందా? లేదా? అని చూసుకోవాలి. పరిస్థితులు బాగున్నచో మస్జిద్‌లో లేదా నమాజ్ సెంటర్‌లో సామూహికముగా 5 పూటల నమాజ్‌లు కొనసాగుచున్నాయా? లేదా? చూసుకోవాలి. గృహాలలో పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నారా? లేదా? అని కూడ చూసుకోవాలి. అహ్మదియ్య బాలబాలీకలకు ప్రత్యేక క్రమ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలి. పరస్పరం వివాహం చేసుకోను సాంప్రదాయాన్ని నెలకొల్పండి. తగాదల నుండి ఎలా దూరముండాలో నేర్పించండి. చెడు అలవాట్ల నుండి తమను తాము ఏ విధముగా రక్షించుకోవాలో సూచనలు ఇవ్వండి.

సెక్రటరీ అమూరే ఖారిజాకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సూచనలు ఇచ్చారు. మీ కార్యవర్గ సభ్యులను ప్రాంతీయ ప్రభుత్వ కార్యదర్శి, శాసన సభ్యులు, ఇతర పదవిదారులతో సంప్రదింపులు కొనసాగించండని తెలుపండి. మీరు జాతీయ స్థాయికి చెందిన పార్లమెంట్ సభ్యులతో సంప్రదింపులు కొనసాగించవలెను. అదే విధముగా ఇతర శాఖలకు చెందిన వారితో, ఆధ్యాత్మిక పరమైన వ్యక్తులతో, చర్చీలతో, చారిటబుల్ ట్రస్ట్‌లను నడిపించేవారు కూడ సంప్రదింపులు కొనసాగించవలెను. ఫలితముగా మీరు చేపట్టు కార్యక్రమాలకు వారిని కూడ సహృదయంతో పిలువవచ్చును. ప్రాంతీయేతర నాయకులతో సంప్రదింపులను మంచి స్థాయిలో కొనసాగించాలి. వారికి జమాఅత్ అహ్మదియ్య అంటే ఏమిటో కూడ అర్థమయ్యేటట్లు తెలియ జేయాలి. నేటి కాలంలో ప్రజలు ఇస్లాంను గూర్చి చాలా చెడు ప్రచారాలు చేస్తున్నారు, చెడు అభిప్రాయాలను కల్గి ఉంటున్నారు. కావున నేటి కాలంలో వారికి ఉన్నటువంటి ఏదేని సందేహాన్ని తీర్చుకోదలచినచో వారు ముందుగా జమాఅత్‌ను సంప్రదించి ఇస్లాం యొక్క నిజమైన రూపాన్ని సందర్శించుకొను విధముగా చూసుకోవాలి. పైగా మీరు చేప్పేది నూటిని నూరు శాతం వాస్తవమే అనే విషయం కూడ వారికి నమ్మకం కలగాలి.

సెక్రటరీ మాల్ (కోశాధికారి)కు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సూచనలు ఇచ్చారు: ఒకవేళ వసియ్యత్ చేసిన వారు సమయానికి చందాలు చెల్లించనిచో వారి వసియ్యత్‌ను రద్దు చేయాలి. 6 నెలల కంటే ఎక్కువ బాఖీ ఉన్నటువంటి వ్యక్తుల వసియ్యత్ కూడ చెల్లుబాటు కాదు. వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయాన్ని సెక్రటరీ వసియ్యత్‌కు కూడ తెలియజేయాలి.

సెక్రటరీ నూతన అహ్మదీయులు గారిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా ప్రశ్నించారు: అరబ్ ప్రాంతీయులతో, అరబ్ ప్రాంతీయులు, ప్రాంతీయ ప్రజలతో, ప్రాంతీయ ప్రజలు, ఆసియా ప్రజలతో ఆసియా ప్రజలు, బెంగాళీలతో బెంగాళీ ప్రజలు కలుసుకొని ఇష్టాగోష్టిలు చేసుకోవడానికి ఏమైన కార్యక్రమాలను చేపట్టినారా?. మరల ఇలా తెలిపారు: ప్రతి ఒక్కరిని జాగ్రతగా కాపాడుకుంటూ రావాలి. పరస్పరం అనుబంధాలు ఏర్పడునట్లుగా చూడాలి. నూతన అహ్మదీయులు, పురాతన అహ్మదీయులు పరస్పరం సోదర, సోదరీమణుల వలే మారిపోవాలి. ప్రతి ఒక్కరితో వ్యక్తిగతమైన అనుబంధం ఉండాలి.

సెక్రటరీ అమూరే ఆమాకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా సూచనలు ఇచ్చారు: అమూరే ఆమా శాఖ యొక్క బాధ్యతలు ఏమిటనగా, మీ ప్రాంతంలో ఎంత అహ్మదీయులు ఉపాదిలేకుండా ఉన్నారని తెలుసుకోవాలి. వారికి ఉపాదిని కల్పించే ఏర్పాట్లు చేయాలి. సెక్రటరీ తర్బియత్ నుండి ఎవరి ప్రవర్తనైన సరిగా లేదని మీకు రిపోర్ట్ వచ్చినచో స్వయముగా వారిని పరిశీలించి, వారిలో నత్రృవర్తన కల్గెలా చూడాలి. ఉపశాఖలతో కూడ సంప్రదింపులు జరపాలి. వారికి చేతనైన సహాయంను అందించాలి. చదువును వదిలి వేసిన వారిని కలిసి కారణాలు తెలుసుకొని వారికి మరల చదువుతో అనుబంధాన్ని ఏర్పర్చాలి. కేవలం తగాదాలను పరిష్కరించడం ఒక్కటే అమూరే ఆమా పని కాదు. ఈ విషయాలనుకూడ జాగ్రతగా చూసుకోవాలి.

(తదుపరి సంచికలో చదవండి).

**హదీస్ వాఖ్యములు**

**"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"**

**(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 18 NOV 2021 Issue No. 46.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనల నివేదిక. 26 అక్టోబర్ శనివారం 2013.

(గత సంచికత తరువాత)

ఆ తరువాత 200ల ఎకరాలు విస్తరించి ఉన్నటు వంటి తోటమొత్తంను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ పర్యటించారు. ఆ తోటలో ఎంతో అందముగా రకరకాలుగా పటిష్టమైనటు వంటి రహదారులున్నాయి. వాటిపై ప్రత్యేకమైన బండ్లు నడుస్తుంటాయి. ఆ బండ్లు ఇరువైపుల ఖాళిగా ఉంటాయి. గైడ్ సందర్శకులతో పర్యటిస్తూ తోటలో కాస్తున్న వివిధ రకాల ఫలాలను గూర్చి వాటి రకాలను, ప్రత్యేకతలను గూర్చి మైక్‌లో వివరిస్తుంటాడు

ఈ తోటను పండ్ల ప్రపంచముగా చెప్పుకోవడం జరుగుతుంది. ప్రపంచంలో లభించే అన్ని రకాల ఫలములను ఈ తోటలో పండించడం జరుగుతుంది. ఈ తోటలో 500ల రకాల పండ్లను పండిస్తున్నారు. వెయ్యికి పైగా పండ్ల మొక్కలున్నాయి. ఈ తోట మధ్యలో నుండి ఒక నది ప్రవహిస్తుంటుంది. ఆ నది వంకలు తిరుగుతూ తోట మొత్తానికి నీటిని అందిస్తుంది. ఆ నదిలో ప్రత్యేకమైన పడవలను కూడ నడుపుతుంటారు. పర్యాటకులు ఆయా పడవల ద్వారా కూడ పర్యటిస్తూ పండ్లను చూడవచ్చును.

ఫలమును ఆధారము చేసుకొని ఈ తోటను వివిధ భాగాలుగా విభజించారు. వాటికి పేర్లను కూడ పెట్టారు. వాటిలో కొన్ని పేర్లను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది.

సౌత్ ఫెసిఫిక్ గార్డెన్‌హోమ్,
మెడిసినల్ గార్డన్ ట్రోపికల్ బెర్రి,
అజ్‌టెక్ గార్డెన్, ఇండియన్ గార్డెన్,
అమేజాన్ గార్డెన్,
సౌత్ ఈస్ట్ ఏసియన్ గార్డెన్,
చైనీస్ గార్డెన్, బుష్ తుక్కెర్ గార్డెన్,
రేర్ ఫ్రూట్స్ ఆఫ్ దా వరల్డ్ గార్డెన్.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ పర్యటనలో భాగంగా ఈ తోటలోని వివిధ భాగాలను కూడ సందర్శించారు.

ఈ తోటలోని ఒక మూలకు కొన్ని జంతువులను కూడ పెంచుతున్నారు. వాటిలో నిప్పుకోడి, కంగారులు కూడ ఉన్నాయి. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ కరుణా స్వభావంతో ఆయా జంతువుల సమీపానికి చేరుకొని, శుభప్రదమైన తమ చేతితో కంగారులకు వాటి ధాన్యంను వాటికి తినిపించారు. ఒక్కొక్కటిగా కంగారులు హుజూర్ అన్వర్ సమీపానికి వచ్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా శుభప్రదమైన చేతిలో ఉన్నటు వంటి గ్రాసాన్ని అవి తినసాగాయి. ఈ విధముగా నేడు జంతువులు కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కరుణా స్వభావాన్ని పొందాయి.

ఆ తోట మరియు అందులోని పార్క్‌లోనే ఒక ట్రోఫికల్ రెస్టారెంట్ కూడ ఉన్నది. అందులోనే ఒకభాగాన్ని జొహర్ మరియు అసర్ నమాజ్‌ల కోసం కేటాయించారు. ఆ తరువాత మధ్యాహ్న భోజనంను భుజించడానికి ఏర్పాట్లు కూడ చేశారు.

ఆ తోటలో పర్యటించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా 3:30 నిమిషాలకు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌ల తరువాత మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కొనసాగాయి. భోజనం తరువాత ఆ తోటలో నుండి 4:50 నిమిషాలకు తిరుగు ప్రయాణంను ప్రారంభించారు.

తిరుగు ప్రయాణంలో నిర్ణయిత కార్యక్రమము ప్రకారం బర్జ్‌బన్ నగరంలో నుండి ప్రయాణించడం జరిగింది. ఎత్తైన, వెడల్పైన భవనాలతో బర్జ్‌బాన్ నగరం ఎంతో సుందరముగా కనిపించసాగింది. ఆ నగరం మధ్యలో నుండి ఒక నది ప్రవహిస్తుంది. ఆ నదిపై ఒక పొడువాటి వంతెనను నిర్మించారు. ఆ వంతెనను రాత్రివేళ రంగురంగుల లైట్లతో అలంకరించారు. ఆ అలంకరణ కూడ ఆ నగరాన్ని ఇంకా సుందరముగా తీర్చిదిద్దింది. ఈ వంతెనపై నుండి ప్రయాణిస్తుండగా దాని సమీపంలో ఉన్నటు వంటి క్రికెట్ స్టేడియం కూడ కనిపిస్తుంది. ప్రపంచానికి చెందిన అనేక దేశాల టీమ్‌లు ఈ స్టేడియానికి వచ్చి క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతుంటారు.

అలా బర్జ్‌బాన్ నగరంలో నుండి ప్రయాణిస్తూ 7:15 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అహ్మదియ్య సెంటర్ అయినా బైతుల్ మస్రూర్‌కు చేరుకున్నారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొంత సమయం కోసం తమ నివాసానికి వెళ్ళారు.

8 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మస్జిద్ మస్రూర్‌కు చేరుకొని మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదివించారు.

నిఖా:హ్ ప్రకటణ:-

నిర్ణయిత కార్యక్రమము మేరకు నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఒక నిఖా ప్రకటణ చేశారు.

నిఖా ప్రసంగం కొరకు నిర్ణయిత ఖుర్‌ఆన్ సూక్తులను పఠించిన తరువాత హుజూర్ అన్వర్ ఇలా ప్రసంగించారు: నేను ఒక నిఖా ప్రకటన చేస్తున్నాను. ఈ నిఖా బషీర్ అహ్మద్ గారి కుమార్తె అయినా సౌభాగ్యవతి రుభీనా కౌసర్ మరియు జామిఅ అహ్మదియ్య రబ్వా విద్యార్థి అయినా చి॥ అహ్సనుల్ జజాఅ గార్లది. అహ్సనుల్ జజాఅ గౌ॥ నజీర్ అహ్మద్ గారి కుమారుడు.

వదువు మరియు వరుడు ఇరువురు ఇక్కడ లేరు. ఇరువురి ప్రతినిధులు ఇక్కడ ఉన్నారు. చి॥ అహ్సనుల్ జజాఅ జామిఅ అహ్మదియ్య విద్యార్థి కావున త్వరలో వారు మురబ్బి సిల్‌సిలగా నియమించ బోవుచున్నారు. అందుకే వారు ఇక్కడ నిఖా చదివించాలని అభ్యర్థన చేసుకున్నారు. ఈ కారణం చేతనే ఈ నిఖాను ప్రకటిస్తున్నాను.

వదువు, వరుడు ఇరువురు ఇక్కడ లేరు. కాని వారి ప్రతినిధులు ఇక్కడే ఉన్నారు. కావున వీరి ద్వారా ఈ సందేశం వారి ఇరువురికి చేరునట్లు చూడాలి. ప్రత్యేకించి ఒక అమ్మాయి ఒక జీవిత సమర్పితునితో వివాహం చేసుకోవడానికి సుముఖతను చూపినప్పుడు "నేను ప్రపంచాన్ని లక్ష్యముగా చేసుకోకుండా ఒక మురబ్బితో వివాహం జరుగుతున్నందున నేను ఇతరుల కంటే ఎక్కువగా ధార్మిక సేవచేయుటకు ప్రధాన్యత నిచ్చు వాగ్దానంను నెరవేర్చుటకు ప్రయత్నించాలి" అనే ఆలోచన ఎల్లప్పుడు ఆమేకు ఉండాలి. అలాంటి ఆలోచనలు ఉన్నప్పుడే వారి వివాహ బంధం నిలబడుతుంది, సఫలీకృతమవుతుంది. అదే విధముగా ప్రాపంచిక మోజు తమపై ఆధిపత్యం చేయకుండా చూసుకోవాలి.

ఒకవేళ ఇరువురు అంకిత స్ఫూర్తిని అర్థం చేసుకుంటూ వారి వారి బాధ్యతలను నెరవేర్చినచో అల్లాహ్ తాలా కొద్ది నగదులో కూడ శుభములను చేకూర్చుతాడు. ఒకవేళ ఈ స్ఫూర్తి లేనిచో కోట్లాది రూపాయలు ఉన్నా కూడ అవి ఎలా ఖర్చు చేయబడ్డాయో అర్థం కాదు.

నిఖా కోసం చదవబడిన సూక్తులను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. వాటిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: ఈ ప్రాపంచిక చింతనను వీడుము. పరలోకమును గూర్చి చింతించుము. ఈ హితోపదేశమును గుర్తుంచుకున్నచో అల్లాహ్ తాలా యొక్క అసంఖ్యాకమైన అనుగ్రహాలచే అనుగ్రహించబడుతారు. ఈ హితోపదేశాలు కేవలం నూతనంగా వివాహం చేసుకునే వారి కొరకు మాత్రమే ప్రత్యేకించ బడలేదు. అందరి కోసం ఆదేశించబడ్డాయి. గతంలో వివాహం చేసుకున్న వారికి, నేడు వివాహం చేసుకునే వారికి, రాబోవు రోజులలో వివాహం చేసుకునే వారికి కూడ వర్తిస్తుంటాయి. అందరు కేవలం అల్లాహ్ తాలా ప్రీతికే ప్రాధాన్యతనివ్వాలి. అలా చేసినప్పుడే ఈ ప్రాపంచిక మరియు పరలోక అనుగ్రహాలకు వారసులవుతారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా ఈవిధముగా తెలిపారు: ఎవరైతే ప్రాపంచికతను పొందుటకు ప్రయత్నించెదరో వారికి ప్రపంచం చేజిక్కును. కాని ఈ ప్రపంచం చేజిక్కిన తరువాత వారి మనస్సులో ఆందోళన ప్రారంభమవుతుంది. పరిశోధనలో తెలిన విషయమేమనగా, ఎంత ఎక్కువగా ప్రపంచంను సాధించుటకు ప్రయత్నించెదరో అంతే ఎక్కువగా ఆందోళనలు పెరిగి పోతుంటాయి. మరల వారు (అ) ఇలా తెలిపారు: ఒకవేళ మీరు ధార్మికతను సాధించుటకు ప్రయత్నించినచో మీకు ధర్మముతో పాటు ప్రపంచం కూడ లభిస్తుంది. అంతకు మించి అల్లాహ్ తాలా ప్రీతికూడ దక్కుతుంది. ఈ విలువైన సందేశాన్ని మనం ఎల్లప్పుడు మన జీవితాలలో, మన గృహాలలో గుర్తుంచుకోవాలి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ సంబంధాన్ని అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాకా!, ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నిచ్చునట్లుగా, తమ తమ బాధ్యతలను నెరవేర్చునట్లుగా తీర్చుదిద్దును గాకా!. ఏ స్ఫూర్తితో ఈ చి॥ తన జీవితాన్ని అంకితం చేసన్తూ, జామిఅ అహ్మదియ్యలో విద్యను అభ్యసిస్తున్నారో ఆ స్ఫూర్తిని ఎల్లప్పుడు తన ముందుంచుకొనునట్లు చేయునుగాకా!, ఈ చి॥ శ్రీమతి కూడ వీరికి సహాయకురాలుగా మారును గాకా!, అల్లాహ్ తాలా రానున్న రోజులలో వీరి ద్వారా మంచి వారసత్వంను కొనసాగింప జేయును గాకా!.

ప్రసంగం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇరు పక్షాల వారితో అంగీకరింపులు, స్వీకరింపులు జరిపించారు. ఆపై అల్లాహ్ తాలా ఈ సంబంధాన్ని అన్ని విధాలుగా విజయవంతం చేయును గాకా! అని దీవించారు.

చివరలో హుజూర్ అన్వర్ దుఆ చేయించారు.

(రాబోవు సంచికలో చదువుము).

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz